19వ వసంతంలోకి..

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

బుధవారం | 3 డిసెంబరు 2025 | పేజీలు 8

## కలెక్టర్ సమీక్షతో... అధికారుల్లో కదలిక

- 'ఇదేం పని అద్దయ్య' అనే సూర్య కథనానికి స్పందన
- కలెక్టర్ సీరియస్‌తో కదిలిన రిమ్స్ అధికార యంత్రాంగం
- పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాం
- మెడికల్ వ్యర్థాలు తరలించేందుకు ట్రాలీలు సిద్ధం చేస్తాం
- పరికరాలు పరిశీలన, కార్మికులకు భద్రత వస్తువులు పంపిణీ
- పారిశుద్ధ్య పనులను నిత్యం పర్యవేక్షిస్తాం: జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మాణిక్యాలరావు



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిజిహెచ్ (రిమ్స్)లో జరుగుతున్న అవకతవకలపై 'నేటి దినపత్రిక సూర్య'లో ప్రచురితమైన 'ఇదేం పని అద్దయ్య' అనే కథనానికి వైద్యాధికారుల్లో చలనం వచ్చింది. జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఆగమేఘాలపై సమీక్ష నిర్వహించడంతో వైద్యాధికారులు పరుగులు తీశారు. రిమ్స్‌లో అసలు ఏం జరుగుతోందని కలెక్టర్ అధికారులను నిలదీశారు. దీంతో జిజిహెచ్ ఉన్నతాధికారులు పారిశుద్ధ్యంపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. మంగళవారం జిజిహెచ్‌లో పారిశుద్ధ్యం, రోగుల సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు. ఎంఓయూ ప్రకారం అన్ని రకాల

మిగతా 6లో










## దశాబ్దాల నాటి స్వప్నం మార్కాపురం జిల్లా

- జనవరి 1 నుంచి పరిపాలన విభాగాలన్నీ ప్రారంభం
- గిద్దలూరుకు 2027 నాటికి డివిజన్ హోదా కల్పన
- రాబోయే తరాలకు భవిష్యత్తు కూటమి ప్రభుత్వ లక్ష్యం
- మార్కాపురం జిల్లా సాధనలో గిద్దలూరు జేఏసీ నాయకుల కృషి అభినందనీయం
- 2027కి 1.20 లక్షల ఎకరాలకు వెలుగొండ జలాలు అందించడమే లక్ష్యం
- విజయోత్సవ ర్యాలీలో గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

## అనుమతుల్లేకున్నా.. నిర్మాణం చేసేస్తాం!

**చీరాల ఆసుపత్రి రోడ్డులో అక్రమంగా భవన నిర్మాణం**

**చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు**

**అధికారుల నిర్లక్ష్యంపై వెల్లువెత్తుతున్న ఆరోపణలు**

సూర్యప్రతినిధి, బాపట్ల



చీరాల ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డులో ఒక ప్రైవేట్ భవనం అక్రమంగా నిర్మాణం జరుగుతోంది. మున్సిపాలిటీ ఆమోదించిన ప్లానుకు విరుద్ధంగా అదనపు అంతస్తులు నిర్మిస్తున్నారనే వాదనలు వినవస్తున్నాయి. అధికారుల జోక్యంతో కొద్దిరోజులు నిర్మాణ పనులు నిలిపివేసినప్పటికీ, నాలుగు రోజులుగా మరోసారి నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. ఈ నిర్మాణం చేపడుతున్న వ్యక్తికి రాజకీయ అండదండలు పుష్కలంగా ఉన్నాయనే ధీమాతో అనుమతుల కోసం అక్రమ మార్గాన్ని ఎంచుకున్నారనే ఆరోపణలు చక్కర్లు కొడుతున్నాయి. మున్సిపల్ అధికారులు మాత్రం పూర్తిస్థాయిలో స్పందించకపోవడం, బిల్డింగ్ యజమాని నిర్మాణ పనులు అపుతూ కదుతూ ఉన్నాడనేది స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో అనుమతుల ప్రక్రియపై కూడా ప్రజల్లో అనుమానాలు మరింత తీవ్రమవుతున్నాయి. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని

మిగతా 6లో





స్వర్గీయ మాజీ దేశ ప్రధాని మంత్రి అటల్ బిహారీ వాజపేయి విగ్రహ ఏర్పాటుకు సంబంధించిన నగర పరిధిలోని మంగమూరు డొంక సమీపంలోని బుల్లెట్ షోరూము ఎదురుగా ఉన్న స్థలాన్ని కేటాయించాలని మంగళవారం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబును ఆయన ఛాంబర్‌లో కలిసి వినతిపత్రం అందజేసిన ప్రకాశం జిల్లా బిజేపి నేతలు

## డిసిసి అధ్యక్షుని మార్పు

**జిల్లా అధ్యక్ష పదవి కోసం ఎనిమిది మంది దరఖాస్తు**

**రేస్‌లో ఆ ముగ్గురు మాత్రమే**

**యువతకు ప్రాధాన్యత దిశగా పార్టీ అధిష్టానం**

**ప్రజాభిప్రాయ సేకరణ నివేదికను అధిష్టానికి అందజేయనున్న జిల్లా పరిశీలకులు**

**నెల రోజుల్లోనే జిల్లా కాంగ్రెస్‌కు కొత్తబాస్**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నెల రోజుల్లో ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీకి కొత్త బాస్ రానున్నారు. యువతకు ప్రాధాన్యత ఇస్తూ కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయాత్మకమైన ఆలోచనలతో ముందుకెళ్తుంది. ఈ క్రమంలోనే దేశవ్యాప్త కాంగ్రెస్ పార్టీ ప్రక్షాళన దిశగా శ్రీకారం చుట్టింది. జిల్లా అధ్యక్ష రథ సారథులను యువతను కేటాయించాలని నిర్ణయించింది. ఈ క్రమంలోనే అధిష్టానం ఆదేశాలతో ఐసిసి, జిల్లా పరిశీలకులు నవీన్ జావిద్ ప్రకాశం జిల్లాలో వారం రోజులు పర్యటించారు. ప్రతీ నియోజకవర్గంలో సంఘటన్ శ్రీజాన్ అభియాన్ కార్యక్రమాలను చేపట్టారు. నూతన జిల్లా అధ్యక్షుని కోసం పార్టీలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ఆశావాహుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం జిల్లావ్యాప్తంగా 8 మంది దరఖాస్తు

మిగతా 6లో

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం
BAPATLA బాపట్ల

# కళాశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన మంత్రి అనగాని





రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ 25 లక్షల రూపాయలను మంజూరు చేయించారని వాటితో కళాశాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు కళాశాల ప్రిన్సిపాల్ గోబరాజు కృష్ణకుమారి తెలిపారు. మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి అనగాని సత్యప్ర సాద్ సోదరులు అనగాని శివప్రసాద్‌ను కలిసి ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలో ఉన్న సమస్యలను మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగానే వెంటనే స్పందించి నిధులు మంజూరు చేశారని వాటితో కళాశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి కళాశాలను సుందరంగా తీర్చిదిద్దామని కళాశాలకు నిధులు కేటాయించిన అనగాని సోదరులకు కళాశాల ఉపా ధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తరపున ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుతున్నామని ప్రిన్సిపాల్ తెలిపారు.



## ఎన్‌సిసి సర్టిఫికెట్ల పంపిణీ

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: స్థానిక తమన్న మల్లికార్జున రావు ఉన్నత పాఠశాలలో గత విద్యాసంవత్సరంలో 10(ఏ) సర్టిఫికెట్ పొందిన విద్యార్థులకు గుంటూరు వారు నిర్వహించిన 'ఏ' సర్టిఫికెట్ పరీక్షలు 23 మంది విద్యార్థులు పాల్గొన్నారు.పాల్గొన్నవారు అందరూ ఉత్తీర్ణత సాధించారు.దానిని పురస్కరించుకొని మంగళవారం పాఠశాలలో విద్యారులకు సర్టిఫికెట్ల పంపిణి జరిగినది.ప్రధానోపాధ్యాయులు చందలూరి రామకోటేశ్వరరావు, ఎస్‌ఎంసి చైర్ పర్సన్ సుగుణ కుమారి,పాఠశాల కరస్పాండెంట్ పులిగొండ ముట్టి ఖార్జున రావు, బెటాలియన్ హవల్దార్ రాజుపుర్ అమూత పాల్గొన్నారు. పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్, కరస్పాండెంట్ మరియు పాఠశాల సిబ్బంది అభినందించారు.ఈ సంద ర్భంగా ప్రధానోపాధ్యాయులు చందులూరి రామకోటేశ్వర రావు విద్యార్థుల నుద్దేసించి ఎన్ సి సి క్రమశిక్షణకు మారు పేరని,ఇదే క్రమశిక్షణ మీరు జీవింతంలో అనుసరించి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు.

## హిందీ అసిస్టెంట్ పోస్టుకు దరఖాస్తులు చేసుకోవాలి: ఎంఈఓలు





నిజాంపట్నం, మేజర్‌న్యూస్: 2025-26 విద్యా సంవత్సరానికి మండలంలోని ఉన్నత పాఠశాలల్లో అకడమిక్ ఇన్ స్ట్రక్టర్ల నియామకానికి అర్హులైన అభ్యర్థులు ఈనెల 5వ తేదీలోగా నిజాంపట్నం మండల విద్యాశాఖ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని ఎంఈఓ లు ఆర్. శోభాచద్, జి శేషు గోపాలం, మంగళవారం తెలిపారు. మొత్తం ఖాళీలు 01 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నక్షత్ర నగర్ స్కూల్ నందు స్కూల్ అసిస్టెంట్ హిందీ పోస్ట్ ఖాళీగా ఉన్నదన్నారు. ఈ పోస్టు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ మెరిట్ ఆధారంగా ఎంపిక చేయనున్నట్లు వారు చెప్పారు. స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఎంపికైన అకడమిక్ ఇన్ స్ట్రక్టర్ల అభ్యర్థి 5 నెలల పాటు పని చేయాల్సి ఉంటుందన్నారు. ఈ పోస్టు కేవలం తాత్కాలికం మాత్రమేనని చెప్పారు. నెలకు రూ 12,500 గౌరవ వేతనం చెల్లిస్తారని వారన్నారు. ఎంపికైన అభ్యర్థి ఈనెల 8వ తేదీ నుండి 2026 5వ నెల 7వ తేదీ వరకు ఐదు నెలల పాటు పాఠశాలల్లో పనిచేయాల్సి ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని అర్హత గల నిరుద్యోగులు సద్వినియోగం పరుచుకోవాలని వారు కోరారు.

## ఎస్టీయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీనివాసు, వెంకటేశ్వర్లు





కర్లపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల ఎన్జీవో హోం నందు జరిగిన రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆంధ్రప్రదేశ్ 79 వ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావే శంలో ఎస్టీయు బాపట్ల జిల్లా శాఖ అధ్యక్షు లుగా బడుగు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా బొంతా వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.ఈ సందర్భంగా ఎస్.టి.యు కర్లపాలెం మండల శాఖ అధ్యక్షులు వై. గుడేరంకయ్య, ప్రధాన కార్యదర్శి ఓ.శ్రీనివాసరావు, కోశాధికారి బి.సుబ్బారావు, గౌరవ అధ్యక్షులు పి.రామారావు, ఉపాధ్యక్షులు అరోన్ రావు, రహంతుల్లా, మహిళా కన్వీనర్ మాధవి, జిల్లా అసోసియేటివ్ అధ్యక్షులు ఎల్ బి సుభాని, జిల్లా ఉపాధ్యక్షులు బి. నాగరాజు, జిల్లా కార్యదర్శి వై. తిరుపతయ్య, జిల్లా మహిళా కన్వీనర్ షేక్ ఆదంబి, సీనియర్ నాయకులు బత్తుల సుబ్బారావు, ఎ. సంగీతబాబు,పి.పరిశుద్ధరావు, ఆర్. అప్పారావు, జి. రామారావు, పి.రా జు, శ్రీనివాసరావు, శేషుబాబు, ఎన్. సుబ్బారావు, ఎన్.శ్రీనివాసరావు, ప్రమే ష్ బాబు, వెంకటేశ్వరరావు, శ్రీహరి తదితరులు శుభాకాంక్షలు తెలిపినట్లు తెలియజేశారు.

## దివ్యాంగులకు సహాయక పరికరాల పంపిణీ



చిన్నగంజాం మేజర్‌న్యూస్: దివ్యాంగుల గౌరవం, హక్కులు, శ్రేయస్సు కోసం పనిచేస్తూ వారిని సమాజంలో అంతర్భాగంగా నిలబెట్టడమే లక్ష్యంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా చిన్నగంజాం మండలంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో సహాయక పరికరాల పంపిణీ కార్యక్రమం నేడు నిర్వహించనున్నారు. మండల వెలుగు డిఆర్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సంబశివరావు ముఖ్య అతిథిగా పాల్గొననున్నట్లు ఎపిఎమ్ సుబ్బారావు తెలిపారు.మొత్తం 350 మంది దివ్యాంగులకు చెవిటి మిషన్లు, నడుం బెల్టులు, హ్యాండ్స్టిక్లు, మోకాలి బెల్టులు, మెడ పట్టీలు, వీల్‌చైర్లు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు సమాజం దివ్యాంగులకు అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

## లక్కవరం పాఠశాలకు లయన్స్ క్లబ్ చేయూత



తాళ్ళూరు, మేజర్‌న్యూస్: మండలం లోని లక్కవరం జిల్లాపరిషత్ ఉన్నత పా ఠశాల, మోడల్ ప్రాథమిక పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు లయన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి చేయుతను అందిం చింది. మంగళవారం పాఠశాల ఆవర ణలో జరిగిన కార్యక్రమంలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడదుస్తులు,ప్రాథమిక పాఠశా లకు మైక్ సెట్ బహుకరిం చారు.హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పద్మనాభశర్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బి.జవహర్, ఒంగోలు గెలాక్సీ గ్రానైట్ అధినేత చలువాది బదరినారాయణలు ముఖ్య అతిథు లుగా విచ్చేసి విద్యార్థులనుద్దేశించి ప్రసంగిం చారు. ఉపాధ్యాయులు నిత్య విద్యా ర్థులుగా ఉండి, ప్రభుత్వ పాఠశాలల బలోపే తంకు కృషి చేయాలని కోరారు.మైక్ సెట్,క్రీడా దుస్తులు, గాంధీ చిత్రపటాలను బహుకరించారు. వాటర్ ప్లాంట్ మరమ్మతు లకు,గ్రంధాలయ నిర్వహణకు ర్యాక్‌లు ఇవ్వటానికి హామీ ఇచ్చారు. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న ఎస్ ఏం సి చైర్మన్న రేంద్రరెడ్డి, అన్నపూర్ణ మ్మలనువాచ్మెన్ యలమంద ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలోలయన్స్ క్లబ్ అధ్యక్షుడు చలువాది పార్థసారథి, లయన్స్ బాధ్యులు గౌతమ్ ప్రసాద్,ఎస్. అంజిరెడ్డి,నెరెళ్ల , ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెద్దినేని శేషు,పీయిటి విజయకుమార్, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘం బిపిఎస్ 2025 స్కీంపై అవగాహన



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘ కౌన్సిల్ సమావేశ హాలు నందు మంగళవారం పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బందికి లైసెన్స్ టెక్నికల్ వర్కర్స్ లైసెన్స్ ఇంజనీర్లకు బిపిఎస్ 2025 స్కీం పై మున్సిపల్ కమిషనర్ జి రఘునందన్ రెడ్డి అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ గుంటూర్ పి మధు కుమార్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ బి పి ఎస్ పలానా ప్రయోజనాల గురించి సమావేశంలో వివరించడం జరిగింది భవన యజమానులకు బిపిఎస్ 2025 పై అవగాహన కలిగించాలని కోరారు.GO Ms No 225 ప్రకారం 1985 జనవరి 1 నుండి 2025 మార్చి 31 మధ్య నిర్మించిన అనాధికారిక భవనాలు బిపిఎస్ పద్ధతిలో క్రమబద్ధీకరించుకోవచ్చని తెలిపారు. ప్రణాళిక సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి అనధికార నిర్మాణాలను గుర్తించి బిపిఎస్ 2025 ప్రకారం క్రమబద్ధరుచుకునేలా యజమానులకు తెలపాలని సూచించారు. నివాస వాణిజ్య సంస్థ గత పారిశ్రామిక భవనాలకు వేరువేరుగా రుసుము చెల్లించి తమ నిర్మాణాలను చట్టబద్ధం చేసుకోవాలని తెలిపారు. 1997 సంవత్సరానికి ముందు నిర్మించిన భవనాలకు పెనాల్టీలో 25% రాయితీ అదే విధంగా స్లమ్ ఏరియాలో ఉన్న ఇళ్లకు రుసుములో 50% భారీ తగ్గింపు ప్రభు త్వం ఎవరు ఉన్నట్లు తెలిపారు. ఈ సమావే శంలో బావుడా ప్లానింగ్ అధికారి పి శోభన్ బాబు టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ గుంటూరు జే పూర్ణ చంద్ర రెడ్డి పట్టణ ప్రణాళిక అధికారి మల్లికార్జునరావు చీరాల అద్దంకి రేపల్లె పట్టణ ప్రణాళిక అధికారులు ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెంచలయ్యను హత్య చేసిన వారిని శిక్షించాలి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: కామ్రేడ్ పెంచలయ్య మృతికి కారణమైన దోషులను కఠినంగా శిక్షించాలని స్థానిక అంబేద్కర్ బొమ్మ సెంటర్‌లో మంగళవారం నిర సన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ, సీపీఐ, వైయస్సార్సీపి, బీసీ కులాల ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ సిపిఎం కార్యకర్త, ప్రజా కళాకారుడు,యువకుడు పెంచలయ్యను కిరాతకంగా కత్తులు గొడ్డళ్లతో దాడి చేసి చంపడాన్ని తీవ్రంగా నిరసించారు. పెంచలయ్య హత్యలో పాల్గొన్న వారందరినీ ప్రభుత్వం, పోలీ సులు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పౌర సమాజమంతా ఈ దాడిని ఖండిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ప్రాంతీయ కమిటీ నాయకులు కత్తి సుజాత, వైయస్సార్సీపి మండల అధ్యక్షుడు నన్నం పోతురాజు, 139 బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనువాసులు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఆర్.మోహన్, సిపిఐ నాయకులు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



## సమాజ సేవలో అగ్రగామి బట్ట మోహన్‌రావుకు ఘన సత్కారం

వేటపాలెం, మేజర్‌న్యూస్ : చీరాల నియోజకవర్గానికి చెందిన ప్రముఖ సామాజిక వేత్త, రోటేరియన్, విశ్రాంత ఉపాధ్యాయులు, విద్యా సంస్థల కమిటీ సభ్యుడు, చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, పట్టభద్రుల సంఘ సభ్యుడు, సీనియర్ జర్నలిస్టు బట్ట మోహన్‌రావు 71వ జన్మదిన పురస్కరించుకొని పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి మోహన్‌రావు చేస్తున్న కృషి ప్రశంసనీయం అన్నారు. వారి ట్రస్ట్ ద్వారా పేదలకు అన్నదానం, సేవా కార్యక్రమాలు, సాహితీ రంగానికి చేస్తున్న సేవలు అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు.పలు సంఘాల నాయకులు కూడా మోహన్‌రావు చేసిన సేవాధార్మిక కార్యక్రమాలను అభినందిస్తూ శాలువా కప్పి సన్మానించారు.కార్యక్రమంలో సజ్జా శ్రీధర్ బాబు, ఈసబ్, భాను, శ్రీనివాసరావు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి పార్టీ సీనియర్ నాయకులు డేగల వరప్రసాదరావు మృతి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల బీమా వారి పాలెం 20వ వార్డు తెలుగుదేశం పార్టీ గౌరవ అధ్యక్షులు డేగల వరప్రసాద్ రావు ఆగస్మికంగా మృతి చెందడం మంగళవారం జరిగింది. తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన ఆకస్మికంగా మృతి చెందడం 20వ వార్డు ప్రజలకు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని తెలిపారు, 1వ తేదీన పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో కూడా చురుకుగా పాల్గొన్నారని వార్డు ప్రజలు తెలిపారు. ఆయన మృతికి తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రద్ధాంజలి ఘటిస్తూ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.


## అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే చర్యలు: ఆర్డీఓ



వేటపాలెం, మేజర్‌న్యూస్: చీరాల డివిజన్ పరిధి లో అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆర్డీఓ చంద్రశేఖర్ హెచ్చరించారు. మంగళవారం వేటపాలెం మండలం కొత్తపేట మన్యం అపాయింట్మెంట్స్ వద్ద అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను రెవెన్యూ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వాహనాన్ని వేటపాలెం పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు అమలు చేయడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆర్డీఓ కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్తు ప్రమాద బాధితులకు కూటమి ప్రభుత్వం అండ

**బాధిత కుటుంబాలను పరామర్శించిన యర్రగొండపాలెం టిడిపి ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు**



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: త్రిపురాంతకం మండలం కొత్త అన్న సముద్రం గ్రామంలో నిన్న ప్రమాదవశాత్తు జరిగిన విద్యుత్ ప్రమాదంలో మరణించిన పచ్చిగొర్ల విజయ్, వీర్నాపాటి దేవయ్య కుటుంబాలను మంగళవారం యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. కూటమి ప్రభుత్వం తరపున అండగా ఉంటామని ధైర్యం తెలిపారు. రాష్ట్రవిద్యుత్‌శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ మృతి చెందిన వారి కుటుంబాలతో ఫోన్‌లో మాట్లాడి మృతి చెందిన వారి ఇరువురికి త్వరలోనే 5 లక్షల చొప్పున అందజేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం గాయపడిన పచ్చిగొర్ల పిచ్చయ్య, యోహాన్, దావీదు లను వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. ఎరిక్షన్ బాబు వారికి సొంత నిధులతో రూ.4000లు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్‌శాఖ అధికారులు, త్రిపురాంతకం తహసిల్దార్, త్రిపురాంతకం మండల అధ్యక్షులు మేకల వలరాజు మరియు టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు

# గ్రామస్థాయిలో బిజెపిని బలోపేతం చేయాలి: శెగ్గెం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లాలోని వివిధ మోర్చాలకు నూతన జిల్లా అధ్యక్షుల నియామకాలను చేపట్టారు. జిల్లా అధ్యక్షులు శెగ్గెం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఒంగోలులోని జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం మోర్చాల నూతన జిల్లా అధ్యక్షులకు నియామ పత్రాలను అందజేశారు. బిజేపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు దండు శ్రీనివాసరావు, బిజేపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు తీగల సత్యవతి, బిజేపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పెరిక లక్ష్మణ్, బిజేపి యువ మోర్చా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కావూరు వాసు, బిజేపి యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు సిగోతు రాజేష్ వర్మలు నియమితులైయ్యారు. ఈ నియామకాల ద్వారా జిల్లా మోర్చాల కార్యకలాపాలు మరింత బలోపేతం అవుతాయని, పార్టీని గ్రామ స్థాయికి మరింత చేరువ చేసే దిశగా పనిచేస్తామని జిల్లా అధ్యక్షుడు శెగ్గెం తెలిపారు. పార్టీ సిద్దాంతాలకు ప్రజల్లోకి తీసుకెళ్తూ గ్రామ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలని నూతన కమిటీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి, పీవీ శివారెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ అమరసింహ, శివాజీ యాదవ్, బొద్దులూరి ఆంజనేయులు, వన్ స్టాప్ సతీష్ బాబు, దండే సాయి, జిల్లా సెక్రెటరీ కాటా రాధా, జిల్లా ఉపాధ్యక్షుడు అజయ్ చౌదరి, జిల్లా ట్రెజరర్ వినోద్, తదితరులు ఉన్నారు.




## కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సులో అధికారులు

సిఎస్ పురం,మేజర్‌న్యూస్: మంగళవారం జిల్లాకలెక్టర్ పి.రాజాబాబు వివిధశాఖలకు సంభందించి పురోగతిపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో డివిజనల్ అభివృద్ధి అధికారి, మండల స్పెషలాఫీసర్ కె.శ్రీనివాసరెడ్డి, పలువురు మండల అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మండలంలో గృహనిర్మాణానికి సంబంధించి సర్వే,విద్యుత్, డ్రగ్స్ నియంత్రణ, ప్రజాగ్రీవెన్ సెల్ ఫిర్యాదుల పరిష్కారం,అదేవిధంగా మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలు గురించి వీడియో కాన్ఫరెన్సులో జిల్లాకలెక్టర్ సమగ్ర సమాచారాన్ని అడిగి పురోగతి తెలుసుకున్నారు.ఈవీక్షణ కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ కె.శ్రీనివాసరెడ్డి, యంపీడిఓ ప్రతాప్ రెడ్డి,మండల వ్యవసాయ అధికారి మధుబాబు,ఎంఇఓ ప్రసాదరావు,డిప్యూటీ ఎంపిడిఓ బ్రహ్మానందరెడ్డి,రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ పద్మనాభం,ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,అధికారులు పాల్గొన్నారు.

## బిజెపి జోనల్ ఇన్‌ఛార్జి నాగోతును కలిసిన మండల నాయకులు




సిఎస్ పురం, మేజర్‌న్యూస్: బిజెపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి,కోస్తాఆంధ్ర జోనల్ ఇంచార్జి నాగోతురమేష్ నాయుడును బిజెపి నియోజకవర్గ నాయకులు కొండిశెట్టి వెంకటరమణయ్య అధ్వర్యంలో మండలానికి చెందిన బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు ఇండ్లవెంకటసత్యం,మండల బిజెపి కన్వీనర్ పాశం రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు.ఒంగోలులో జరిగిన బిజెపి ఆత్మీయ సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన రమేష్ నాయుడును కలిసిన మండల నాయకులు మండలంలో బిజెపి అభివృద్ధికి చేస్తున్న కృషి అదేవిధంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరిస్తున్నట్లు తెలపగా బిజెపిని మరింత బలోపేతం చేయాలని నాయకులకు సూచించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ బిజెపి నాయకులు పలువురు పాల్గొన్నారు.



## బందెల సుబ్బారావుకు ఘన నివాళి

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలోని అక్కపాలెం గ్రామ మాజీసర్పంచ్ బందెల సుబ్బారావు మంగళవారం అకాల మరణం నేపథ్యంలో పలువురు టీడీపీ నాయకులు ఆయన పార్థివ దేహానికి పుష్ప గుచ్ఛాలర్పించి నివాళులర్పించారు.పుల్లలచెరువు మండలం టీడీపీ అధ్యక్షుడు పొట్ల గోవిందు,ఎంపిపి కందుల వెంకటయ్య, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి కాకర్ల కోటయ్య, సీనియర్ నాయకుడు రెంటపల్ల సుబ్బారెడ్డి,మాజీ మండలఅధ్యక్షులు పయ్యావుల ప్రసాద్,మేడికొండ లక్ష్మణ్‌నారాయణ, సిద్ధనపాలెం సుబ్బారావు, అక్కపాలెం మాజీ సర్పంచ్ యర్రయ్య, క్రిష్ణమూర్తి ఆయన సేవలను స్మరించు కున్నారు.

## వక్కలగడ్డ మాతృమూర్తిని పరామర్శించిన కందుల



పొదిలి, మేజర్ న్యూస్: మార్కాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ వక్కలగడ్డ రాధిక మల్లికార్జున్ మాతృమూర్తి అనారోగ్యంతో హైదరా బాదులోని రిహాబిలిటేషన్‌లో చికిత్స పొందుతున్నారు. సమాచారం తెలుసుకున్న మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డిలు మంగళవారం ఆమెను పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

# ఎస్సీ కాలనీలో డీప్ బోర్ ఏర్పాటు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని ఎస్‌సి కాలనీలో గత కొద్ది నెలలుగా ప్రజలను వేధిస్తున్న తీవ్రమైన నీటి కొరతకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ చొరవతో కాలనీలో డీప్ బోర్ వేయడం జరిగింది. గత కొన్ని మాసాలుగా తర్లుపాడు ఎస్సీ కాలనీ వాసులు నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను కాలనీ పెద్దలు, సంఘ పెద్దలు కలిసి జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ డైరెక్టర్ బిషప్ రెవరెండ్ డాక్టర్ గుర్రం శేఖర్ దృష్టికి తీసుకెళ్లారు. నీటి అవసరాన్ని గుర్తించిన డైరెక్టర్ గుర్రం శేఖర్ సమస్యను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీమేరకు మంగళవారం రోజు డీప్ బోర్ వేయించారు. ఈ కార్యక్రమాన్ని తర్లుపాడు గ్రామసర్పంచ్, పల్లెపోగు వరాలు ప్రారంభించారు. నీటి సమస్యను పరిష్కరించడంలో చొరవ చూపినందుకు తర్లుపాడు ఎస్సీ కాలనీ ప్రజలందరూ జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ డైరెక్టర్ డాక్టర్ గుర్రం శేఖర్‌కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ నాయకులు పల్లెపోగు ఎబినేజర్, గ్రామ పెద్దలు, సంఘ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ కోఆర్డినేటర్ ఎం.ఎస్.విజయకుమార్, స్టాఫ్ దివ్య జ్యోతి, దివ్య రాణి, ఫీల్డ్ వర్కర్స్ పాల్గొన్నారు.

# జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలి

**లోక్‌అదాలత్‌లో జడ్జి బి.రూపశ్రీ**



కనిగిరి, మేజర్‌న్యూస్:డిసెంబర్ 13న నిర్వహించనున్న జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కనిగిరి కోర్టు ఆవరణలో కనిగిరి కోర్టు పరిధిలో ఉన్న పోలీస్ అధికారులకు, బ్యాంక్ అధికారులకు, బి ఎస్ ఎన్ ఎల్ అధికారులకు, మున్సిపాలిటీ అధికారులకు జూనియర్ సివిల్ జడ్జి బి.రూపశ్రీ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి బి. రూపశ్రీ మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గమని అన్నారు. ఈ జాతీయ లోక్‌అదాలత్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోని కేసులను పరిష్కరించుకోనే విధంగా పోలీస్ వారు కృషి చేయాలని అన్నారు.

# జీతాలు ఇప్పించాలని ఎంపిడివోకు వినతి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బెల్లంకొండ వారిపాలెం గ్రామ పంచాయితి పరిధిలో ప్రస్తుత కొనలకి శ్రీను, పంబా వెంకటేశం మరియు ఆంద్రీ లక్ష్మయ్య పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్నారు. వారికి నెల వారి జీతాలు 26 నెలలుగా రావాల్సి ఉంది అని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.అజితకు మినపత్రం సమర్పించారు. మాజీవనం కష్టంగా మారింది. మా జీతాలు ఇవ్వవలసినదిగా మిమ్మల్ని మనవి చేస్తున్నామన్నారు. పంచాయితి కార్యదర్శికి ఆదేశాలు ఇవ్వవలసినదిగా మనని చేస్తున్నాము అని వినతి పత్రం అందజేశారు.

## జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు బండ్లమూడి విద్యార్థిని ఎంపిక



చీమకుర్తి,మేజర్‌న్యూస్: ఇటీవల నవంబర్ 28వ తేదీ నుండి 30వ తేదీ వరకు చిత్తూరు జిల్లా కలికిరి నందు నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్–14 హ్యాండ్ బాల్ విభాగంలో మన ప్రకాశం జిల్లా బాలికల జట్టు రెండవ స్థానం సాధించుటలో పూజిత ఏడవ తరగతి జెడ్‌పిహెచ్‌ఎస్ బండ్లమూడి విద్యార్థిని ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక కావడం జరిగినది. ఈ విద్యార్థిని జనవరిలో రాజస్థాన్ రాష్ట్రంలో జరగబోయే పోటీలలో పాల్గొంటుందని పాఠశాల పీడి మాలకొండయ్య తెలియజేశారు. ఈ విద్యార్థినిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.భాస్కర్ శాస్త్రి మరియు పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## డ్రైవర్, క్లీనర్ మధ్య వాగ్వాదం: స్కూల్ బస్సుకు నిప్పు



అర్ధవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని పాపినేనిపల్లి గ్రామంలో కంభంకు చెందిన ఆల్ఫా స్కూల్ బస్సు అగ్నికి ఆహుతి అయ్యింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు బస్సు డ్రైవర్కు, క్లీనర్కు జరిగిన వాగ్వాదంలో బస్సులో పెట్రోల్ పోసి తగలబెట్టారు అని సమాచారం. ఈ ఘటనలో బస్సు పూర్తిగా కాలిపోయింది. అక్కడికి చేరుకున్న స్థానికులు మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం
BAPATLA బాపట్ల


# సీఎంఆర్‌ఎఫ్ అందించడంలో మంత్రి అనగాని కృషి



## మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో ఎమ్మెల్యే కొండయ్య చర్చలు

తాడేపల్లి, మేజర్‌న్యూస్: తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గంలో కొనసాగుతున్న విద్యుత్ సమస్యలను వివరించారు. గ్రామాలు, పట్టణాల్లో విద్యుత్ ఆటంకాలు, లో-వోల్టేజ్ సమస్యలు, ట్రాన్స్ఫార్మర్లు మరియు లైన్ల అప్‌గ్రేడేషన్ అవసరం వంటి అంశాలను ఎమ్మెల్యే,మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తూ త్వరిత గతిన చర్యలు తీసుకుంటామని, అవసరమైన సిబ్బంది, వనరులను అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు.

రేపల్లె, మేజర్‌న్యూస్: పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందించడంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చేస్తున్న కృషికి నియోజకవర్గ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. నియోజకవర్గంలో పార్టీలతో సంబంధం లేకుండా అనారోగ్యం పాలయ్యారని తెలిసిన వెంటనే అనగాని సోదరులు చలించి వెంటనే స్థానిక నాయకులకు సూచన చేసి వ్యక్తిగతంగా అనగాని శివప్రసాద్ స్వయంగా వెళ్లి వారిని పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందించేవారు అంతటితో ఆగకుండా అనగాని సోదరులు ఆ కుటుంబానికి చేయూతనివ్వాలని దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి సహాయనిధి అందించడానికి కార్యాలయ సిబ్బందితో సంప్రదించి బాధితుల వద్ద నుంచి వారి పూర్తి వైద్యశాల రసీదులను తెప్పించి దగ్గరుండి వాటిని పర్యవేక్షించి సీఎం సహాయనిధి చెక్కులు వచ్చేవరకు అధికారులతో సంప్రదింపుల జరిపి అతి త్వరగా బాధిత కుటుంబానికి చెక్కులను అందించిన ఘనత కూడా అనగాని సోదరులకే దక్కింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే నియోజకవర్గంలోని అనారోగ్యానికి గురైన పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన 877 మందికి, ఇప్పటికే



రూ 9,11,08743 /- విలువ చేసే సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు, ఎల్‌ఓసీలను పంపిణీ చేయడం జరిగింది. రాష్ట్రంలో పేద, మధ్య తరగతికి చెందిన వారెవరూ, వైద్యం కోసం అప్పుల పాలు కాకూడదన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ దిశగా, పేదవారి ఆరోగ్య పరిరక్షణ కోసం, ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) నుంచి తక్షణమే ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ సంక్షేమ పథకానికి అత్యంత ప్రాధాన్యాన్నిస్తూ, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు, ఎల్‌ఓసీల పంపిణీలో ఎటువంటి జాప్యం ఉండరాదని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆలోచన క్షేత్రస్థాయి ఆచరణలో సత్ఫలితాలనిస్తోంది. ఈ క్రమంలోనే రేపల్లె నియోజకవర్గంలో కూడా మంత్రి అనగాని సత్యప్రసాద్ కృషితో, అనారోగ్యానికి గురైన పేద, మధ్య తరగతి కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు, ఎల్‌ఓసీలను పంపిణీ చేయడం జరిగింది. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా పేద, మధ్యతరగతి ప్రజల జీవితాలను మెరుగుపర్చడమే తమ ప్రభుత్వ ధ్యేయమని మంత్రి అనగాని సత్యప్రసాద్ నియోజకవర్గంలో ఏ ఒక్కరు ఆర్థిక సమస్యలతో వైద్యానికి ఇబ్బందులు పడకూడదని వారికి కావలసిన సహాయ సహకారాలు అందిస్తూ మెరుగైన వైద్యానికి కార్పొరేట్ వైద్యశాలలకు సిఫారసు చేస్తూ వారు డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చేవరకు అనగాని సోదరులు చేస్తున్న కృషి పట్ల నియోజకవర్గ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. కష్టంలో ఉన్న తమను ఇంటి పెద్ద కొడుకు లాగా చూసుకుంటానని ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం మేరకు మంత్రి అనగాని చేస్తున్న కృషి జీవితంలో మర్చిపోలేమని నియోజకవర్గ ప్రజలు తెలుపుతున్నారు.

# ఘనంగా డాక్టర్ లలిత్‌సాగర్ ముందస్తు జన్మదిన వేడుకలు

దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, యువ నేత అభిమాన నేత డాక్టర్ కడియాల లలిత్ సాగర్ జన్మదినోత్సవం ఈ నెల 4వ తేదీ ఉన్న నేపథ్యంలో అభిమానులు నేతలు ముందస్తుగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కటింగ్‌లతో తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ నెల 4న డాక్టర్ లలిత్ సాగర్ జన్మదినం సందర్భంగా డాక్టర్ కడియాల తిరుపతి దర్శనానికి వెళుతున్నారని తెలుసుకున్న దర్శి నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, కూటమి శ్రేణులు పెద్ద ఎత్తున మంగళవారం నరసరావుపేట వారి నివాసానికి చేరుకొని అభిమానంతో ముంచేత్తారు. శాలువా లు, కేకులు, బొకేలతో ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్లు పంపిణీ చేశారు. ప్రతి పేదవానికి న్యాయం జరిగినప్పుడే నాకు నిజమైన జన్మదిన వేడుక జరుపుకున్నట్లని దర్శి నియోజకవర్గ అభివృద్ధి నా లక్ష్యమని యువ నేత ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు స్ఫూర్తితో దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి






ప్రాంతంగా చేయాలన్న సంకల్పంతో ముందుకు వెళుతున్నానని ఈ సందర్భంగా డాక్టర్ కడియాల లలిత్ సాగర్ తెలిపారు. దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికి వెన్నుదన్నుగా ఉంటూ దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా చేయాలన్న సంకల్పంతో ముందుకు వెళుతున్నట్లు అందుకు సహకరిస్తున్న నాయకులు కార్యకర్తలకు 20 నెలల తామ ప్రయాణంలో సొంత బిడ్డ వలె చూసుకుంటున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా వారు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, తాళ్లూరు, దర్శి, దొనకొండ, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు మేడగం వెంకటేశ్వరరెడ్డి, మరెళ్ల వెంకటేశ్వర్లు, మోడీ ఆంజనేయులు, పుల్లలచెరువు సత్యనారాయణ (చిన్న ) నియోజకవర్గం లోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులుపాల్గొన్నారు.

## మెగా పీటీఎం విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించాలి : కలెక్టర్



సూర్య ప్రతినిధి బాపట్ల : మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లను విద్యాశాఖ అధికారులు పండుగ వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. మెగా పీటీఎంపై విద్యాశాఖ జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో మంగళవారం ఆయన స్థానిక కలెక్టరేట్ నుంచి వీక్షణ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలు రెసిడెన్షియల్ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో ఈనెల 5వ తేదీన మెగా పీటీఎం నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న 1,405 ప్రభుత్వ పాఠశాలల్లో ఈ కార్యక్రమాలను ప్రభుత్వ నిబంధనలను అనుసరిస్తూ నిర్వహించాలన్నారు. ప్రతి పాఠశాలలో హోలీ స్టిక్ ప్రోగ్రెస్ కార్డులను విద్యార్థులకు ఇవ్వాల్సి ఉందన్నారు. తక్షణమే కార్డులను ప్రింటింగ్ చేయించాలన్నారు. ప్రతి పాఠశాలలో స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యేలా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు, పోలీస్, వైద్య శాఖ అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులిద్దరూ హాజరు కావాలన్నారు. ప్రభుత్వ బడిలో మౌలిక సదుపాయాల కల్పన, యూనిఫామ్, మధ్యాహ్న భోజన పథకం, నాణ్యమైన విద్యా బోధన, మంచి భవిష్యత్తు ఉంటుందనే విషయాలపై పీటీఎం కార్యక్రమంలో అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో డి ఈ ఓ పురుషోత్తం, డి ఆర్ డి ఏ పీడీ లవన్న, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిని రాజదిబోరా, జిల్లా మండల స్థాయి అధికారులు, కళాశాలల ప్రధానాచార్యులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## విజయబాబు పుట్టినరోజు వేడుకలు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్,బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయ బాబు జన్మదిన వేడుకలు వేమూరు లోని నందమూరి తారక రామారావు పుర వేదిక వద్ద మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు,వేమూరు శాసనసభ్యులు గౌరవనీయులు నక్కా ఆనంద బాబు,మాజీ మంత్రివర్యులు,మాజీ శాసనసభ్యులు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ లు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నాయకులు,కార్యకర్తల సమక్షంలో భారీ కేక్‌ను కట్ చేసి విజయబాబు గారి జన్మదిన వేడుకలను మరింత ఉత్సాహంగా జరుపుకున్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో పార్టీ నాయకులు వేమూరు తరలి వెళ్లి విజయబాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు. విజయ్ బాబుకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు ఎడ్ల జయసేలరావు, డొక్కు పెద శ్రీనివాసరావు,కంభం సుధీర్,డొక్కు శ్రీనివాసరావు లు విజయ బాబును శాలువాలతో పూ లమాలతో సత్కరించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు అందించాలి






కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజలు మన్ననలు పొందాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. మంగళవారం స్తానిక ప్రభుత్వాసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నూతన ఎక్స్ రే మెషిన్‌ను అయన వైద్యదికారులతో కలసి ప్రారంభించారు. హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు కోమలి కుమార్తె జన్మదిన సందర్భంగా కంగారు మదర్ కేర్ యూనిట్‌లో శిశువులకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొని హాస్పిటల్ లో సౌకర్యాల కోసం తీసుకోవలసిన తదుపరి చర్యల మీద చర్చించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎంసి వెంకటసుబ్బయ్య, వైద్యాధికారులు డాక్టర్ వి.తిరుపతి రెడ్డి, డాక్టర్ వి.సునీత, డాక్టర్ బి.సురేష్, డాక్టర్ కె.సుప్రియ, డాక్టర్ కె.స్రవంతి, పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్, సీఎస్ పురం మండల పార్టీ అధ్యక్షులు బొబ్బూరి రమేష్, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు రహిమాన్, చెన్నా కోమలి దేవి, బుల్లా బాలబాబు, అక్బర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కోర్టు కేసుల్లో అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల: కోర్టు కేసులపై కలెక్టరేట్ సిబ్బంది భూ సేకరణకు సంబంధించిన కోర్టు కేసులలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారుమరింత అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. కలెక్టర్ కార్యాలయం సిబ్బందితో మంగళవారం ఆయన స్థానిక న్యూ విసి హాల్ లో సమావేశమయ్యారు. కేసులను నిశితంగా పరిశీలించిన తదుపరి వాటికి దస్త్రాలను సిద్ధం చేయాలని కలెక్టర్ చెప్పారు. భూ సేకరణకు సంబంధించిన కోర్టు కేసులలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమావేశం




లో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ యశ్వంత్, వెబ్ ల్యాండ్ ఇడియం కుమార్ రాజన్, తదితరులు పాల్గొన్నారు.



## జిఎస్‌డబ్ల్యూఎస్ అధికారిగా సుబ్బారావు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిఎస్డబ్ల్యూఎస్ అధికారిగా పి.సుబ్బారావును ఈ మండలానికి నియమించినట్లు ఎంపీడీవో ఎంవి రమణ మూర్తి పేర్కొన్నారు. జిఎస్‌డబ్ల్యూఎస్ అధికారి సుబ్బారావు నియమక పత్రాన్ని ఎంపీడీవోకు సమర్పిం చారు. వీరి వెంట డిప్యూటీ ఎంపీడీవో వి.కామేశ్వరరావు ఉన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థకు డిప్యూటీ ఎంపీడీవోగా ప్రభుత్వం ప్రత్యేక అధికారిగా నియమించడం జరిగిందని ఇకనుంచి సచివాలయం సిబ్బందిచే విధులు చేపడతారని ఈయనతోపాటు ఒక మహిళా పోలీస్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఉమామహేశ్వరి శిరీషను నియమించడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు.

# రైతన్న మీకోసం సద్వినియోగం చేసుకోవాలి:ఎమ్మెల్యే






గిద్దలూరు, మేజర్‌న్యూస్: కంభం పట్టణంలో 'రైతన్నమీకోసం'లో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. రైతులను కలుసుకొని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన 'అన్న దాత సుఖీభవ' పథకం, వ్యవసాయంలో పంచ సూత్రాలు వాటి ఆవశ్యకతను వివరించారు. అనంతరం పాడి రైతులకు పశువుల దాణా పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మాట్లా డుతూ సాగు భూమి కలిగి ఉన్న భూ యజమాని రైతు కుటుంబాలకు, అన్నదాత సుఖీభవ సథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు, పి.యం. కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ.6 వేలు మొత్తం సంవత్సరానికి రూ.20 వేలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. ఆగస్టు 2, 2025న మొదటి విడతగా 46,85,838 రైతుల ఖాతాల్లో రూ.3174.43 కోట్లు (కేంద్ర, రాష్ట్ర నిధులు) జమ చేశాం. రెండో విడతగా నవంబరు 19, 2025న 46,85,838 రైతులఖాతాల్లో రూ.3135.01 కోట్లు (కేంద్ర, రాష్ట్ర నిధులు) జమ చేయడం జరిగింది. రైతులకు సబ్సిడీ ద్వారా వ్యవసాయ పనిముట్లను అందించడం, 2025-26లో రూ. 164.158 కోట్ల రాయితీ నిధులతో రైతులకు పనిముట్లు పంపిణీ చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2024 ఖరీఫ్ లో 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 6లక్షల మంది రైతుల నుంచి రూ. 8282కోట్లతో కొనుగోలు చేశామని, 24 గంటల్లోనే రైతులకు చెల్లింపులు చేశామని, అలాగే రబీ 24-25లో 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 2 లక్షల మంది రైతుల నుంచి కొనుగోలు చేసి రూ.4,575 కోట్లు చెల్లించామని తెలియజేశారు.



## రాష్ట్రస్థాయిలో కనిగిరి ఉత్తమ ఐసిటిసి అవార్డుకు ఎంపిక

కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కనిగిరి ఐసీటీసీ సెంటర్, రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఐసీటీసీ అవార్డుకు ఎంపికైంది. సోమవారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ చేతుల మీదుగా ఐసీటీసీ కౌన్సిలర్ పొలదుగు శ్రీనివాసులు, ల్యాబ్ టెక్నీషియన్ మల్లికార్జున్ రెడ్డి అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అవార్డు అందుకున్న పొలదుగు శ్రీనివాసులు, మల్లిఖార్జున్ రెడ్డిలను అభినందించారు. కమ్యూనిటీ వైద్యశాల సూపరింటె ండెంట్ ఎం.చినవెంకటసుబ్బయ్య, డాక్టర్ వి.తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థి నవనీతకు మాగుంట ట్రస్టు ప్రతిభా అవార్డు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: కనిగిరి యంయస్ఆర్ జూనియర్ కళాశాలలో సిఇసి మొదటిసంవత్సరం చదువుతున్న మండలంలోని చెర్లోపల్లె గ్రామానికి చెందిన మామిడిపుల్లయ్య కుమార్తె మామిడి నవనీత 2024-25 సంవత్సరంలో ప్రకాశం, నెల్లూరు జిల్లాలోని మాగుంట జూనియర్ కళాశాలల స్థాయిలో రెండవ ర్యాంకు సాధించినందుకు ఉత్తమ ప్రతిభ అవార్డును పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, యువనేత మాగుంట రాఘవరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినిని అభినందించి మరింత ఉన్నతస్థాయిలో రాణించాలని ఎంపీ అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ అవార్డు అందుకున్న విద్యార్థిని నవనీతను మండల తెలుగు యువత అధ్యక్షుడు, చెర్లోపల్లె పంచాయతీ సర్పంచ్ కామనబోయిన రమణమ్మ వెంకటస్వామి, పలువురు గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

# డబుల్ ఇంజన్ సర్కార్లో అన్నదాత కుదేలు

### జామాయిల్, సుబాబుల్ కర్ర కొనుగోలులో పాత విధానాన్ని అమలు చేయాలి

### మీడియాలో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రైతాంగానికి లాభాలు తెచ్చిపెట్టే మార్కెట్లో బాగా డిమాండ్ ఉన్న పంటలేవో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెప్పాలని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు మాట్లాడుతూ మార్కెట్లో గిరాకీ పంటలు ఏవో, వాటికి ప్రభుత్వం ఏ విధంగా గిట్టుబాటు ధరలు ఇస్తుందో, వాటిని ఎలా సేకరిస్తారో, రైతాంగానికి నగదు ఎలా చెల్లిస్తారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. డబల్ ఇంజన్ సర్కార్లో ఏ పంటకు గిట్టుబాటు ధరలు లేక, ఏ పంటలు వేయాలో అర్థం కాక రైతులు అయోమయ స్థితిలో ఉన్నారన్నారు. దేశంలో రైతుల ప్రయోజనాలపై గాని, పంటల గిట్టుబాటు ధరలపై గాని, ముందస్తు ప్రణాళికలపై గాని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటివరకు ఒక్క సమీక్ష సమావేశం కూడా ఏర్పాటు చేయకపోవడం, వారికి రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో మిరప సాగుకు ఎకరాకు రెండు లక్షల మేర పెట్టుబడులు అయితే, ఇటీవల వచ్చిన వరుస తుఫానులతో నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రూ. 10 వేలు నష్టపరిహారం ప్రభుత్వం ప్రకటించటం విడ్డూరంగా ఉందన్నారు. లక్షల్లో నష్టపోతే, వేలల్లో పరిహారం ఇస్తారా అని ప్రశ్నించారు. అమెరికా అధ్యక్షులు ట్రంప్ కాళ్ళ వద్ద దేశ సార్వభౌమాధికారాన్ని తాకట్టు పెట్టి ఎటువంటి శాస్త్రీయత లేని జన్యు మార్పిడి మొక్కజొన్న, సోయాబీన్స్ దిగుమతికి ఒప్పందం కుదుర్చుకోవటం దుర్మార్గమన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమా రెడ్డి, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు, ఆచార్య రంగా కిసాన్ సంస్థ ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు సాగర్, అఖిలభారత విప్లవ రైతు సంఘం నాయకులు భీమవరపు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా జన్మదిన వేడుకలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జె పి నడ్డా జన్మదినం సందర్భంగా నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు అధ్యక్షతన కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్, ప్రకాశం జిల్లా మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, ప్రకాశం జిల్లా మాజీ మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాధర్ వలి షఫీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ జాతీయ స్థాయిలో పార్టీ అభివృద్ధికి కృషి చేశారని ఆయన సూచించిన విధంగా పార్టీ విస్తరణకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.

# దళితులకు సామాజిక న్యాయం చంద్రబాబుతోనే సాధ్యం

### రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కేఎస్ జవహర్



సంతమాగులూరు మేజర్‌న్యూస్: సమాజంలోని దళితులకు సామాజిక న్యాయం అందించడమే లక్ష్యంగా చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కేఎస్ జవహర్ అన్నారు ప్రకాశం జిల్లా త్రిపురాం తకంలో అధికారిక కార్యక్రమాన్ని ముగించుకొని తిరిగి వస్తూ సంతమా గులూరు రెవిన్యూ కార్యాలయ సముదాయ భవనంలో అధికారులతో ఆయన మాట్లాడారు కూటమి ప్రభుత్వ సారథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎస్సీ కార్పొ రేషన్ చైర్మన్ నియమించారని కూటమి ప్రభుత్వ పాలనలో పార్టీలకు అతీతంగా సామాజిక న్యాయం సాధించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆయన తెలిపారు సామాజిక వివక్ష సమాజానికి అత్యంత ప్రమాదకరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కే రవిబాబు ఎండిఓ జ్యోతిర్మయి సంతమాగులూరు ఏఎంసీ చైర్మన్ తేలప్రోలు రమేష్ బాబు ఎంఈఓ వి కోటేశ్వరరావు దినేష్‌కుమార్ సీనియర్ జర్నలిస్టు అంగలకుదుటి కోటేశ్వర రావు, పాత మాగులూరు సర్పంచ్ జిర్రా విజయబాబు టిడిపి నాయకులు ధూపాటి ఏసోబు ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో మార్కాపురం ప్రత్యేక జిల్లాకు సాకారం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా ప్రకటించిన ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు,ఉపముఖ్య మంత్రి పవన్‌కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్‌లకు అభినందనలు తెలుపుతూ ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ర్యాలీ గిద్దలూరు పట్టణంలో గాంధీ బొమ్మ సెంటర్ నుండి రాచర్ల గేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యం లో ఎమ్మెల్యేకు గజమాలతో స్వాగ తం తెలియ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, మాజీ జిల్లా మైనారిటీ అధ్యక్షులు షేక్ ఖాధర్ వలి షఫీ, సీనియర్ నాయకులు పిడతల రమేష్ రెడ్డి, బాదుల్ల, కొప్పుల నర్సింహులు, శివ పురం రవి కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## లేబర్ కోడ్లు ఉపసంహరించే వరకు ఉద్యమం చేపట్టాలి

### సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి. రమాదేవి




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఉద్యోగ, కార్మిక, కర్షకుల శ్రమను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టేందుకు రూపొందించిన లేబర్ కోడ్లు ఉపసంహరించే వరకు ఉద్యమం చేపట్టాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి. రమాదేవి పిలుపునిచ్చారు. మంగళవారం నాడు సుందరయ్య భవన్ లో జరిగిన ఆపార్టీ జిల్లా కమిటీ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. దశాబ్దాల కాలం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు స్థానే మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లు అమలు పేరున 40 కోట్ల మంది కార్మికుల నుదుటిపై మరణ శాసనం లిఖించారని ధ్వజమెత్తారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నోటిఫై చేసిన నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల హక్కులను పూర్తిగా హరించేలా రూపొందించడంవల్ల కార్మికవర్గం కార్పొరేట్లకు బానిసలుగా మార్చే చర్యగా ధ్వజమెత్తారు. ట్రేడ్ యూనియన్లకు సమాచారం ఇవ్వకుండానే, సంప్రదింపులు జరపకుండానే కోడ్లను అమలు చేయడం కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని రమాదేవి మండి పడ్డారు. ఇదిలా ఉండగా గిగ్, కాంట్రాక్ట్ కార్మికులను గుర్తించినప్పటికీ వారికి లభించాల్సిన హక్కులు, సౌకర్యాలు ఏవన్నది చట్టంలో స్పష్టంగా చెప్పకపోవడం కార్మిక భవిష్యత్తును అనిశ్చితిలోకి నెట్టిందని రమాదేవి ఆరోపించారు. పూనాటి ఆంజనేయులు అధ్యక్షతన సమావేశం జరిగింది. జిల్లా కార్యదర్శి ఎస్ కె. మాబు, కార్యదర్శివర్గ సభ్యులు జీ.వి కొండారెడ్డి, ఎస్ డి.హనీఫ్, కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, ఎం.రమేష్, డి. సోమయ్య పాల్గొన్నారు.


## యువత సత్ప్రవర్తనతో మెలగాలి: డీఎస్పీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు డీఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, పోలీస్ అధికారులు ఒంగోలు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉన్నా చెడు నడత (షీటర్స్) కలిగిన వ్యక్తులకు మంగళవారం సాయంత్రం డిఎస్పీ ఆఫీస్ వద్ద కౌన్సెలింగ్ నిర్వహించారు. డిఎస్పీ మాట్లాడుతూ చెడు నడత కలిగిన వ్యక్తులు(షీటర్స్) నేర ప్రవృత్తిని వీడనాడి సద్బుద్ధితో జీవించాలని, సత్ప్రవర్తనతో మెలగాలని, శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించే విధంగా వ్యవహారించవద్దని, గత జీవితాన్ని వదలి జనజీవన ప్రవంతిలో కలిసిపోవాలని, వివాదాలకు దూరంగా ఉండాలని, సమాజంలో గౌరవప్రదంగా జీవించాలని సూచించారు. వారిలో పరివర్తన కలిగేలా కౌన్సిలింగ్ నిర్వహించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన, చట్టాన్ని అతిక్రమించి దౌర్జన్యాలు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించి కౌన్సిలింగ్ నిర్వహించినారు. బైండ్ ఓవర్ నిబంధనలు ఉల్లంఘించి గొడవలు, అల్లర్లు, ఇతర నేరాల్లో పాల్గొంటే కనీసం లక్ష రూపాయల వరకు ఆస్తులు జప్తి చేయబడతాయని సూచించారు. డీఎస్పీ వెంట ఎస్సైలు సాంబశివయ్య, సుబ్రహ్మణ్యం, సిబ్బంది ఉన్నారు.

## వివాహ వేడుకల్లో ప్రముఖులు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మంగళవారం సిఎస్ పురంలోని ఆర్ఎంఎస్ కళ్యాణ మండపంలో జరిగిన మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన విఆర్‌ఏ షేక్ గౌస్ బాషా కుమారుడు షేక్ జమీల్ బాషా వివాహవేడుకల్లో కోవిలంపాడు పంచాయతీకి పలువురు ప్రముఖులు పాల్గొని పెండ్లి కుమారుడు జమీల్ బాషాను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడంశెట్టి రవికుమార్, సయ్యద్ దౌలత్ బాషా, షేక్ నాయబ్ రసూల్, పాపిజెన్ని రవణయ్య, టి.యల్.నారాయణ, సయ్యద్ జిలానీ, యం.కృష్ణ, కాశయ్య, నరసయ్య, పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.



# చోరీలకు పాల్పడుతున్న మహిళ అరెస్ట్

### 15లక్షల విలువగల బంగారం స్వాధీనం
### విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ



సూర్య ప్రతినిధి బాపట్ల: ఇటీవల బాపట్ల జిల్లాలో పలుచోట్ల బస్టాండ్లలో దృష్టి మరల్చి దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర నిందితురాలిని బాపట్ల జిల్లా ఇంకొల్లు పోలీసులు అరెస్టు చేసి, ఆమె నుండి 15 లక్షల విలువైన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ మాట్లాడుతూ కర్రేదుల లలిత వయస్సు 41 సంవత్సరాలు, వైకుంటపురం, కావలి టౌన్, ఎస్.పీ.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా చెందిన వ్యక్తి అని ఇటీవల కాలంలో జిల్లాలోని బస్టాండ్లలో మహిళా ప్రయాణికులను దృష్టి మరల్చి, వారి లగేజీలలో దాచుకున్న పర్సులు, బంగారు ఆభరణాలను దొంగిలించే కేసులను ఛేదించేందుకు సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఈ తరుణంలో చీరాల డీఎస్పీ ఎమ్.డి. మోయిన్ పర్యవేక్షణలో, ఇంకొల్లు సీఐ వై.వి. రమణయ్య, ఇంకొల్లు ఎస్ఐ జి. సురేష్ తదితర పోలీస్ స్టేషన్ సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని, సీసీ కెమెరాల సమాచారం ఆధారంగా జిల్లాలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర నిందితురాలిని ఇంకొల్లు గ్రామం మరియు మండలంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో చాకచక్యంగా అరెస్టు చేశారని అన్నారు.ఆమె బాపట్ల జిల్లాలోని ఇంకొల్లు, అద్దంకి, పల్నాడు జిల్లాలోని నరసరావుపేట 1 టౌన్, కాకినాడ జిల్లాలోని తుని పోలీస్ స్టేషన్‌ల పరిదిలలో పాల్పడిన కేసులలో 15లక్షల విలువ గల 136గ్రాముల బంగారు ఆభరణాలను స్వాదినం చేసుకోవడం జరిగిందని తెలిపారు. నిందితురాలిపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో బ్యాగ్ లిఫ్టింగ్ కేసులు ఉన్నాయి. గుంటూరు, కృష్ణ, విజయవాడ సిటీ. పశ్చిమ గోదావరి, ఎస్.పి.ఎస్. ఆర్ నెల్లూరు, కర్నూలు, తిరుపతి, ప్రకాశం, వైస్సార్ కడప, వరంగల్ ఇతర పలు జిల్లాలో నేరాలకు పాల్పడింది. ఈమెపై గతంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 14, తెలంగాణ రాష్ట్రంలో 3 కేసులున్నాయి. గతంలో మొత్తం 17 కేసులున్నాయి అని అన్నారు.బ్యాగ్ లిఫ్టింగ్ కేసులను సమర్ధవంతంగా చేదించి ముద్దాయిని అరెస్ట్ చేసి, దొంగిలించిన 15 లక్షల విలువైన బంగారు ఆభరణాలు స్వాదీనం చెయ్యడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 1) వై. వి.రమణయ్య సిఐ- ఇంకొల్లు. 2) జి. సురేష్, ఎస్ఐ-ఇంకొల్లు పిఎస్ 3) సి.హెచ్ రత్నరాజు (4) ఎ. రామి రెడ్డి, (5) ఆర్. నాగలక్ష్మి ఇంకొల్లు పి.ఎస్. బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించి క్యాష్ రివార్డులను అందజేశారు. ఈ సమావేశంలో చీరాల డీఎస్పీ ఎమ్.డి. మోయిన్, ఇంకొల్లు సీఐ వై.వి. రమణయ్య, ఇంకొల్లు ఎస్ఐఐ జి. సురేష్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టర్ సమీక్షతో.. అధికారుల్లో కదలిక



**మొదటి పేజీ తరువాయి** పరికరాలు మానవ వనరులను పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని ఏజెన్సీని సూపరింటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు ఆదేశించారు. అడ్మినిస్ట్రేటర్ అద్దయ్య, అడిషనల్ డైరెక్టర్ అనిల్‌కుమార్‌రెడ్డిలతో కలిసి ఆడిట్ నిర్వహించి ప్రస్తుతం ఏజెన్సీ తీసుకున్న చర్యలపై చర్చించారు. శానిటేషన్ పనుల కోసం ఏజెన్సీ సమకూర్చుకున్న పరికరాలు అయిన ప్రెషర్ పంప్స్, వాక్యూమ్ క్లీనర్లు, డస్ట్ బిన్‌లను పరిశీలించారు. కొన్నిచోట్ల శుభ్రం చేయలేని పరిస్థితులు ఉంటాయని వాటి స్థానాల్లో పరికరాలను వాడాలని, ఆ మేరకు సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని సూచించారు. శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది సిబ్బందికి సరిపడా యూనిఫారాలు, ఇతర అవసరమైన సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. వృద్ధాలను తరలించే సమయంలో వీల్ చైర్స్, స్ట్రెచర్లు వాడొద్దని సూచించారు. అందుకు అవసరమైన ట్రాలీలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. మెడికల్ వేస్ట్ వ్యర్థాల నిర్వహణ, పలు విభాగాల్లో పారిశుద్ధ్యం మెరుగుపడాల్సిన అవసరం ఉందని ఈ మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పూడుకుపోయిన డ్రైనేజీలో వ్యర్థాల తొలగింపు ఒకటి రెండు రోజుల్లో పూర్తవుతుందని ఏజెన్సీ ప్రతినిధులు తెలిపారు. పూర్తిస్థాయి ఆడిట్‌లో మరికొన్ని పరికరాలు సమకూర్చుకోవాల్సి ఉందన్నారు. జిజిహెచ్‌లో వివిధ విభాగాల్లో శానిటేషన్, సెక్యూరిటీ లాంటి ముఖ్యమైన అంశాల్లో డాక్టర్లు పర్యవేక్షిస్తారు. అంతే కాకుండా పని మదింపు విషయంలో హెచ్‌వోడిలు నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకొని ఆ మేరకు (వర్క్ అస్సెస్మెంట్) జరుగుతుందని తెలిపారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సమీక్షలో అడ్మినిస్ట్రేటర్ కె.అద్దయ్య, అడిషనల్ డైరెక్టర్ అనిల్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్షుని మార్పు

**మొదటి పేజీ తరువాయి** చేసుకున్నారు. ప్రస్తుతం జిల్లా అధ్యక్షునిగా కొనసాగుతున్న షేక్ సైదా, ఒంగోలు ఇన్‌చార్జ్ బీఆర్ గౌస్, కొండేపి ఇన్‌చార్జ్ శ్రీపతి సతీష్, దర్శి ఇన్‌చార్జ్ కొండారెడ్డి, దేవరపల్లి సుబ్బారెడ్డి, జావీర్ అన్వార్, వెంకటేశ్వరరెడ్డి, బొద్దు సతీష్‌లు ధరఖాస్తు చేసుకున్నారు. ఒంగోలు, కొండేపి, మార్కాపురం, దర్శితో పాటు అన్నీ నియోజకవర్గాల్లో ఏఐసిసి, జిల్లా పరిశీలకులు నవీన్ జావిద్ జిల్లాలో సంఘటన్ శ్రీజాన్ అభియాన్ కార్యక్రమాలను చేపట్టారు. ఆయా నియోజకవర్గాల నుండి పార్టీ శ్రేణుల వ్యక్త పరిచిన అంశాలను నివేదిక రూపంలో అధిష్టానికి నివేదించనున్నారు. అధిష్టానం పరిశీలన అనంతరం నెల రోజుల లోపే ప్రకాశం జిల్లా కాంగ్రెస్ కొత్త బాస్ ఎవ్వరన్నది వెల్లడిస్తారు. జిల్లా అధ్యక్ష పదవి ఆశించే వారిలో ప్రధానంగా పార్టీలో ప్రస్తుతం ఎలాంటి హోదాలో ఉన్నారు, వారి కుటుంబ రాజకీయ నేపథ్యం, పార్టీలో చురుకైన నేతా.. కాదా... క్యాడర్‌లో ఎలాంటి సంబంధాలు ఉన్నాయి... జిల్లా నాయకత్వంతో కలిసిపోయేతత్వం ఉందా... ప్రజల సమస్యలపై పోరాట పటిమ, పార్టీ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించగలడా..వంటి అనే అంశాలను పరిగణలోకి తీసుకుంటారు. వాటిల్లో ఎవ్వరు పైచేయి సాధిస్తారో వారు జిల్లా అధ్యక్ష పదవికి అర్హుడిగా నియమితులవుతారు. అంతే కాకుండా 50 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న వారికే జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలన్నది పార్టీ అధిష్టానం నిర్ణయం అంటూ కొంత మంది నేతలు చెబుతున్నారు. వారం రోజులు పాటు ప్రకాశం జిల్లాలో జరిగిన ప్రజా అభిప్రాయసేకరణ కార్యక్రమంలో అధ్యక్ష పదవికి 8 మంది దరఖాస్తు చేసుకున్నప్పటికీ వారిలో ముగ్గురు మాత్రమే రేస్‌లో ఉన్నట్లు సమాచారం. మొదటిగా ప్రస్తుతం డిసిసి అధ్యక్షునిగా కొనసాగుతున్న షేక్ సైదా, తర్వాత ఒంగోలు ఇన్‌చార్జ్ బీఆర్ గౌస్, కొండేపి ఇన్‌చార్జ్ శ్రీపతి సతీష్ పేర్లు పార్టీలో బలంగా వినిపిస్తున్నాయి. వారం రోజుల పాటు జిల్లాలో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో నేతలు, కార్యకర్తల వ్యక్త పరిచిన అంశాలను బట్టి జిల్లా అధ్యక్ష పదవి ఎవ్వరిని వరించనుందో చూడాలి మరి.

## టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటి స్వామి దాసుని కలసిన జగన్ పాల్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: కల్వరి ప్రసన్నత మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రెవరెండ్ డాక్టర్ జగన్ పాల్ నంద్యాల లో టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటి స్వామి దాసుని మర్యాద పూర్వకముగా కలవడం జరిగింది. ఈ సందర్భముగా ఈటి స్వామి దాసు మాట్లాడుతూ క్రిస్మస్ శుభ సందర్భముగా త్వరలో పాస్టర్స్‌కి గౌరవేత నము అందుతుంది. అంతేగాక మినిస్ట్రీ బ్యాంక్ అకౌంట్ మార్పులు ఉంటే తెలియ చెయ్యాలని కోరారు. గిద్దలూరు నియోజకవర్గంలో ఉన్నటువంటి క్రైస్తవ సమస్యలను గురించి వివరించి, లిఖిత పూర్వకముగా అందించారు. ముఖ్యంగా సమాధుల తోట, కాంపౌండ్ వాల్, మ్యారేజ్ లైసెన్స్, చర్చిల మరమ్మత్తులు, సువార్త ప్రకటించుట కొరకు ఎటువంటి అభ్యంతరము లేకుండా ప్రభుత్వాన్ని కోరాలని విన్నవించుకున్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం క్రైస్తవుల సమస్యలలో ముందుండి పరిష్కరించి సహాయం చేయుటలో తోడ్పడుతుందని ఆయన తెలియజేశారు.

## అనుమత్తులేకున్నా.. నిర్మాణం చేసేస్తాం!

**మొదటి పేజీ తరువాయి** నిర్మాణాన్ని పరిశీలించాలని, అవసరమైతే పనులను నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోకపోవటం వెనుక లావాదేవీలు ఏమైనా జరిగాయా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు భవన నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించి ప్రజలు ఆరోపిస్తున్న ఆరోపణలకు అడ్డుకట్ట వేస్తారా లేక నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తారా, ఎలాంటి చర్యలు చెప్పడతారో వేచిచూడాల్సిందే.

# ధాన్యం కొనుగోలులో ఇబ్బందుల్లేకుండా చూడాలి: జెసి



నగరం, మేజర్‌న్యూస్: రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకునే దశలో ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ భావన అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పూడివాడ రైతు సేవ కేంద్రం, నాగేశ్వర రైస్ మిల్లులను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించి, రైతులనుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతు సేవ కేంద్రం, రైస్ మిల్లులలో నిల్వ చేసిన ధాన్యం తేమ శాతం పరిశీలించి ఎలాంటి తేడాలేనట్లు గుర్తించారు. ఒకవేళ 1 శాతం తేమ అధికంగా ఉన్నప్పటికీ ధాన్యం కొనుగోలు చేయాలని, అందుకు ఒక కిలో ధాన్యం అదనంగా తీసికోవాలని సూచించారు. రైతులకు ఎల్లవేళలా టార్పాలిన్, గన్నీ బ్యాగ్‌లు అందుబాటులో వుంచాలని భావన తెలిపారు. అనంతరం ఆర్ఎస్‌కెలో రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్. రామలక్ష్మి, మండల తహశీ ల్దారు జి. నాంచారయ్య, మండల వ్యవ సాయాధికారి వి. రమేష్‌బాబు, డిప్యూటీ తహశీల్దారు ఎన్. సత్యనారాయణ, రెవెన్యూ, వ్యవసాయ శాఖల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## పంట పొలాలను పరిశీలించిన అధికారుల బృందం

కొమరోలు, మేజర్‌న్యూస్: మండలంలోని ఆయా గ్రామాలలో పంట పొలాలను పండించిన పంటను తుఫాను మండల ప్రత్యేక అధికారి ఆర్ఐఓ కే.ఆంజనేయులు, ఎంపీడీవో ఎస్.సత్యం ఆధ్వర్యంలో అధికారుల బృందం మంగళవారం నాడు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా అల్లినగరం గ్రామంలో ఆరబోసిన వడ్లను, తిమ్మారెడ్డి పల్లె గ్రామంలో కోయటానికి సిద్ధంగా ఉన్న వరి పంటను, బ్రాహ్మణపల్లి గ్రామంలోని అరటి తోట, బొప్పాయి తోటలను పరిశీలించి, అక్కడ రైతులతో మాట్లాడి తుఫాను ప్రభావం వల్ల ఎటువంటి నష్టపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడం జరిగింది. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో జెసిహెచ్ చెన్నారావు, ఎపిఓ, రెవిన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ తీరుకు నిరసనగా శవయాత్ర





భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వరి రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వైఫల్యానికి నిరసనగా భట్టిప్రోలు మండలం పల్లికోన గ్రామంలో ఐదు శవ పాడెలను ఏర్పాటు చేసి ధాన్యం బస్తాలను పెట్టి రైతులతో కలిసి విధులలో శవయాత్ర నిర్వహించారు. అనం తరం అశోక్ బాబు మాట్లాడుతూ దళారుల వ్యవస్థను అరికట్టడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం అయిందన్నారు. వరి రైతులకు సకాలంలో యూరియా అందించటంలో చంద్రబాబు విఫలం అయ్యారని, ఇప్పుడు పంట చేతికి వచ్చే సమయానికి కనీసం రైతులకు అందుబాటులో హార్వెస్ట్ మిషన్లు తీసుకురావటంలోను కూటమి ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం అయిందన్నారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో రైతులకు కనీసం టార్పల్ పట్టాలు అందించలేని స్థితిలో చంద్రబాబు పాలన చేయటం దారుణం అని అశోక్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుకు న్యాయం చేయలేక వ్యవసాయం దండగ అంటూ బియ్యం తింటే క్యాన్సర్ వస్తుందంటూ కల్లబొల్లి మాటలు చెబుతూ రైతుల నోట్లో మట్టి కొడుతున్నారని అశోక్ బాబు మండిపడ్డారు. ఈ శవయాత్రలో వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



## ఆటోమోటివ్ ట్రేడ్ విద్యార్థుల పరిశ్రమ సందర్శన

కర్లపాలెం, మేజర్‌న్యూస్: జెడ్‌పిహెచ్‌ఎస్ ప్లస్ యాజలిలో లెవెల్ 1 నుండి 4 వరకు ఉన్న ఆటోమోటివ్ ట్రేడ్ విద్యార్థులకు పరిశ్రమ అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేకంగా బాపట్ల హీరో షోరూమ్‌లో పరిశ్రమ సందర్శన నిర్వహించారు. కార్యక్రమం పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు బి. సుగుణమణి ఆధ్వర్యంలో ఆటోమోటివ్ ట్రైనర్ వై. సాయిబాబు సమక్షంలో విజయవంతం చేశా రు.సందర్శనలో విద్యార్థులు బైక్ అసెంబ్లీ ప్రాసెస్, వాహ నాల సర్వీసింగ్ విధానాలు, మెకానికల్ డయాగ్నోస్టిక్స్, వాహ నాల మెయింటెనెన్స్, సేల్స్–మార్కెటింగ్ పద్ధతులు వం టి అంశాలపై ప్రత్యక్ష శిక్షణ పొందారు. ఈ పరిశ్రమ సందర్శన విద్యార్థులలో ప్రాయోజిక అవగాహనను పెంపొందించడమే కాకుండా, ఆటోమోటివ్ రంగంపై నైపుణ్యం భవిష్యత్ విద్యపై స్పష్టమైన దిశనిచ్చిందని సుగుణమణి తెలియజేశారు.

## ప్రధాన తూము కాలువకు సైడ్ వాల్ నిర్మాణం



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మోపాడు రిజర్వాయర్ ఆయకట్ట ప్రజలు ఇబ్బందులు పడుతుంటే నేను చూస్తూ ఊరుకోను సమస్య ఎక్కడైతే ఉందో అక్కడే పరిష్కారం చూపుతాం అని మోపాడు రిజర్వాయర్ వైస్ చైర్మన్ మోరు బోయిన నరసింహారావు అన్నారు. రిజర్వాయర్ ప్రధాన తూము కాలువ వద్ద సైడ్ వాల్ లేకపోవడం వల్ల అనేక సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు ముగింపు పలికే దిశగా మంగళవారం పనులు ప్రారంభమయ్యాయి.కాలువ పక్కన సైడ్ వాల్ లేక రహదారి అంచు నుంచి నేరుగా లోతైన భాగంలో పడిపోయే ప్రమాదం కారణంగా బర్రెలు, మేకలు, గొర్రెలు తరచుగా జారి పడడం, పాదాచారులు, చిన్నపిల్లలు, మహిళలు భయంతో రాకపోకలు సాగించలేని పరిస్థితి నెలకొంది. గ్రామస్తులు సమస్యను పలు మార్లు ప్రస్తావించినా పరిష్కారం ఆలస్యమవడం వల్ల విసుగు పెరిగింది. ఈ తీవ్రమైన సమస్యను మోపాడు రిజర్వాయర్ సూపర్ వైస్ చైర్మన్ మోరు బోయిన నరసింహారావుకు గ్రామస్తులు తెలియజేశారు. వెంటనే ఆయనే అంశాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకున్న ఉగ్ర ప్రజల భద్రతను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని సంబంధిత అధికారులకు తక్షణ చర్యలకు ఆదేశాలు జారీ చేశారు. ఆ ఆదేశాల మేరకు రిజర్వాయర్ ఇరిగేషన్ అధికారులు, సూపర్ వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో సైడ్ వాల్ నిర్మాణ పనులు వేగంగా ప్రారంభించబడ్డాయి. ప్రమాదాలను నిరోధించేలా, భవిష్యత్తులో కాలువ ఒరిగిపోవకుండా, రహదారి బలంగా నిలిచేలా ప్రత్యేకమైన డిజైన్‌తో నిర్మాణం కొనసాగుతోంది. ఈ సందర్భంగా నరసిం హారావు మాట్లాడుతూ నరసింహారావు మాట్లా డుతూ ప్రజల భద్రతను కాపాడటం మా లక్ష్యం. ఈ ప్రాంతం ఇకపై ప్రమాదకరం కాకుండా పూర్తి భద్రతతో ఉండేలా సైడ్ వాల్ నిర్మాణం చేపడుతున్నాం అన్నారు.



## నూతన సిఐను కలిసిన జిటిఆర్

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన ఉప్పు శ్రీనివాసులును హెచ్‌ఎంపాడు మండల క్లస్టర్ ఇంచార్జి గాయం తిరుపతిరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు కుందురు నారాయణరెడ్డి, గాయం సుబ్బారెడ్డి, బాషా, బెంజిమేన్, మచిపోగు ఎర్రయ్యలు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు.

## చెరువులో మృతదేహం లభ్యం

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పోలీస్ స్టేషన్ పరిధిలో ఏడుకొండలపాడు చెరువులో ఒక వ్యక్తి మృతదేహంను మద్దిపాడు పోలీసులు గుర్తించారు. ఎస్సై వెంకట సూర్య తెలిపిన వివ రాల ప్రకారం త్రోవ గుంటకు చెందిన అన్నవ రపు కిరణ్ స్థానిక మద్యం షాపులో సర్వరగా పని చేస్తూ ఉంటాడు మద్యానికి బాని సైన అత ను ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురయ్యా డు. ఆదివారం మధ్యాహ్నం రెండు గం టల సమయంలో ఇంటి నుంచి వచ్చి అప్పటినుంచి కనిపించడం లేదు. తదుపరి మం గళవారం ఉదయం ఏడు గుండ్లపాడు చెరువులో మగ వ్యక్తి మృతదేహం తేలియాడుతుందన్న స్థానికుల సమాచారంతో ఎస్సై వెంకట సూర్య సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ సమాచారాన్ని తెలు సుకున్న మృతిని భార్య బంధువులు అక్కడికి చేరుకొని మృతదేహం తమదేనని పోలీసులకు తెలిపారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమా ర్టం చేయించి మృతుని బంధువులకు అప్పగిం చారు. మద్దిపాడు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## బిక్షదాతలకు అభినందనలు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సిఎస్‌పురంలోని పామూరు వెళ్లే రహదారి నందు గల అయ్యప్పస్వామి పీఠంలో అయ్యప్ప, శివ, ఆంజనేయ, భవానీ మాలధారణ స్వాములకు మంగళవారం మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, రాజేశ్వరి దంపతులు కుటుంబ సభ్యులు బిక్షవసతి కల్పించారు. ఈ సందర్భంగా మాలధారణ స్వాములు బిక్షదాతలు బొబ్బూరి రమేష్, కుటుంబ సభ్యులను పీఠం శేషవస్త్రంతో సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలిపి అయ్యప్పస్వామి సకల దేవతామూర్తుల అనుగ్రహం ఆశీర్వాదం ఉండాలని కోరుకుంటున్నట్లు మాలధారణ స్వాములు బిక్షదాతలకు అభినందనలు తెలిపారు. భిక్షదాతల కుటుంబ సభ్యులు, మాలధారణ స్వాములు, పలువురు ప్రముఖులు, స్థానికులు పాల్గొన్నారు.




## వెంకయ్య ఆశ్రమంలో రోటరీ అన్నదానం

మార్టూరు, మేజర్‌న్యూస్: వెంకయ్య ఆశ్రమంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బల్లికురవ మండలం గుంటుపల్లి వాస్తవ్యులు చల్లగుండ్ల వీరాస్వామి జ్ఞాపకార్థం సందర్భంగా చల్లగుండ్ల చంద్రమౌళి అంజలి దంపతులు, కుటుంబ సభ్యులు ఆశ్రమంలో అన్నదానం, స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాదాల సాంబశివరావు(రోటరీ అధ్యక్షులు), జాష్ఠి సాంబశివరావు(రోటరీ మాజీ అధ్యక్షులు), డాక్టర్ కొర్రపాటి సుబ్రమణ్యం, ఆశ్రమ నిర్వాహకుడు తన్నీరు శివ రాజేష్, ఇతరులు పాల్గొన్నారు. ఆశ్రమ అధ్యక్షుడు తన్నీరు శివ రాజేష్ దాతలకు ధన్యవాదాలు తెలిపారు.



## విద్యార్థులకు తినుబండారాలు పంపిణీ

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానం సంయుక్త సమరసత సేవా ఫౌండేషన్ దశాబ్ద వార్షికోత్సవం సందర్భంగా వెలిగండ్ల మండల కేంద్రంలోని కస్తూర్బా స్కూలు నందు హాస్టల్ పిల్లలకు, ఉపాధ్యాయులకు మండల విద్యా శాఖ అధికారి దేవిరెడ్డి రామిరెడ్డి చేతుల మీదుగా దాతల సహకారంతో బిస్కెట్స్, స్వీట్స్ పంచడం జరిగింది. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా అభినందనీయం అని సంస్థ చేసే పనులను తెలుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుశీల, జిల్లా మహిళా సహ కన్వీనర్ గోవర్ధని, మండల మహిళా కన్వీనర్ పద్మావతి, మండల మహిళా సహా కన్వీనర్లు రమాదేవి, పెంచలమ్మ, మండల సహ కన్వీనర్ కొండయ్య, మండల కమిటీ సభ్యులు నాగార్జున, డాక్టర్ విజేంద్ర, గ్రామ ధార్మిక సమితి సభ్యులు, ప్రసాద్, రత్తమ్మ, సావిత్రి, ఖండ ధర్మప్రచారక్ అచ్యుతరావు పాల్గొన్నారు.

## మంగమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే ఉగ్ర



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె గ్రామానికి చెందిన విశ్రాంత ప్రత్యేక కలెక్టర్ పిడుగుబాబురావు మాతృమూర్తి మంగమ్మ అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మంగమ్మ భౌతికకాయానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర వెంట మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, పలువురు నాయకులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల







శీతాకాల సమావేశాల ప్రారంభమైన సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ ఢిల్లీ పర్యటనలో భాగంగా పార్లమెంట్ భవనంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేంద్ర మంత్రులు కింజారపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి సహచర పార్లమెంట్ సభ్యులతో కలిసి పలు అంశాలపై చర్చించారు.

# దశాబ్దాల నాటి స్వప్నం మార్కాపురం జిల్లా

- జనవరి 1 నుంచి పరిపాలన విభాగాలన్నీ ప్రారంభం
- గిద్దలూరుకు 2027 నాటికి డివిజన్ హోదా కల్పన
- రాబోయే తరాలకు భవిష్యత్తు కూటమి ప్రభుత్వ లక్ష్యం
- మార్కాపురం జిల్లా సాధనలో గిద్దలూరు జేఏసీ నాయకుల కృషి అభినందనీయం
- 2027కి 1.20 లక్షల ఎకరాలకు వెలుగొండ జలాలు అందించడమే లక్ష్యం
- విజయోత్సవ ర్యాలీలో గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి









గిద్దలూరు, మేజర్‌న్యూస్: పశ్చిమ ప్రకాశం ప్రాంత ప్రజల దశాబ్దాల కాలం నాటి చిరకాల స్వప్నం మార్కాపురం జిల్లా అని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. మార్కాపురం జిల్లాను ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌కు నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియచేస్తూ గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.. ఈ ర్యాలీలో పాఠశాల విద్యార్థులు వేలాదిమంది పాల్గొన్నారు. థాంక్యూ సీఎం సార్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ హోరెత్తింది. ర్యాలీ అనంతరం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు ఎమ్మెల్యే పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా 'మార్కాపురం జిల్లా'గా ప్రకటిస్తానని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారమే నేడు జిల్లాను ప్రకటించటం కూటమి ప్రభుత్వ విశ్వసనీయతకు నిదర్శనమన్నారు. డిసెంబర్ 30 నాటికీ అధికార యంత్రాంగం మార్కాపురం జిల్లాకు మార్పు చేసి, జనవరి 1 నుండి నూతన జిల్లా నుండే పరిపాలన కొనసాగుతుందన్నారు. పశ్చిమ ప్రాంత అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, 2027 నాటికీ వెలుగొండ ప్రాజెక్ట్ ద్వారా లక్ష 20 వేల ఎకరాలకు సాగునీరు అందించటమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.. వెనుకబడిన గిద్దలూరును కూడా 2027 నాటికీ డివిజన్ చేస్తానని సీఎం హామీ ఇచ్చారన్నారు. రాబోయే భావితరాలకు భవిష్యత్తును అందించటమే లక్ష్యంగా తమ పాలన కొనసాగుతుందని ఆయన తెలియజేశారు. విజయోత్సవ ర్యాలీలో పెద్ద సంఖ్యలో మహిళలు, యువత తరలివచ్చారు.




## పేదల ఆరోగ్య భద్రతకు సీఎంఆర్ఎఫ్

**63 మందికి రూ.30 లక్షల చెక్కులు అందించిన ఎమ్మెల్యే ఏలూరి**

**వైసిపి కుటుంబాలకు దక్కని సీఎం సహాయనిధి ఎమ్మెల్యే ఏలూరి**

పర్చూరు, మేజర్‌న్యూస్: పేదలకు చికిత్స అనే మాట బరువయ్యే ఈ రోజుల్లో, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్) భారీ ఆదరణగా నిలుస్తోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, గుంటూరు టీడీపీ సీనియర్ నేత గళ్ల రామచంద్రరావు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలూరి సిఫారసు మేరకు మంజూరైన 63 మంది లబ్ధిదారులకు రూ.30 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను గళ్ల రామచంద్రరావుతో కలిసి ఎమ్మెల్యే ఏలూరి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు పరుగులు పెట్టిస్తున్నారని పేర్కొన్నారు. సంక్షేమం పైనే ప్రధాన దృష్టి పెట్టిన ప్రభుత్వం, వైద్యం కోసం ఇబ్బంది పడే కుటుంబాల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గతంలో 2014 – 19 కాలంలో 10 కోట్ల సీఎం సహాయనిధి అందిస్తే ఈ 14 నెలల్లో రూ.10,40,28,859 విలువైన సీఎంఆర్ఎఫ్ సహాయం అందించటం ప్రభుత్వ సంక్షేమానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతి మనిషి ప్రాణం విలువైనదని, డబ్బు లేక చికిత్స ఆగిపోవడం మా ప్రభుత్వం అసలు సహించదన్నారు. అత్యవసర ఆరోగ్య సేవలు అందించడంలో సీఎంఆర్ఎఫ్ అమూల్యమైన పాత్ర పోషిస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు.

**వైసీపీ హయాంలో పేదలకు ఆరోగ్య భద్రత కరువు**

ఆరోగ్య భద్రత అందరికీ చేరాలనే ప్రభుత్వ ధ్యేయం అని, వైసీపీ పాలనలో సీఎంఆర్ఎఫ్ నిరాదరణకు గురైందన్నారు. వైద్యం ఖర్చులను భరించలేని పేదల కోసం కీలకంగా ఉపయోగపడే ముఖ్యమంత్రి సహాయనిధి గత ప్రభుత్వ కాలంలో ప్రజలకు అందుబాటులో లేకపోవడం, కనీసం వైసిపి కార్యకర్తలకు సైతం సీఎంఆర్ ఎఫ్ అందించలేని పరిస్థితిలో వైసీపీ ప్రభుత్వం పని చేసిందన్నారు.

## ప్రభుత్వ పథకాలు పకడ్బందీగా అమలు చేయాలి

**ప్రభుత్వ పాఠశాలలు, కళాశాల్లో డ్రగ్స్, గంజాయిపై అవగాహన కల్పించాలి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు మండల అధికారులకు ఆదేశం**

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ ఎ. రాజాబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుండి మండల స్థాయి అధికారులతో పీ.జి.ఆర్.ఎస్, పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరా, మహిళల లైంగిక వేధింపులు, డ్రగ్స్ గంజా అక్రమ రవాణ నిరోధం తదితర అంశాలపై జిల్లాకలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని ఆయన చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు గ్రామ స్థాయికి చేరకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తిగా ఉంటారని ప్రజలకు పథకాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు. జిల్లాలో కొండేపి, మార్కాపురం, వై.పాలెంనియోజక వర్గాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పట్ల ఐ.వి.ఆర్.ఎస్ సర్వే చేసినప్పుడు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందడంలేదని ప్రభుత్వానికి సర్వేలు వస్తున్నాయనిఆయన అన్నారు. మండల స్థాయి అధికారులు వారంలో మూడు రోజులు ప్రజల్లో పర్యటించాలని ప్రజల సమస్యలను తెలుసు కోవాలని ఆయన చెప్పారు. మండల స్థాయి అధికారులు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై సమీక్షలు నిర్వ హించాలని ఆయన చెప్పారు. పేరెంట్స్ అండ్ టీచర్స్ మీట్‌కు తల్లిదండ్రులు ఇద్దరూ తప్పకుండాహాజరు కావాలని ఆయన కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి సి.హెచ్ ఓబులేసు, సిపిఓ సుధాకర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్, డి.ఎస్. ఓ పద్మశ్రీ, ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ విజయ తదితరులు పాల్గొన్నారు.





## కొనకనమిట్ల వసతిగృహం సంక్షేమాధికారి సస్పెండ్



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహం కొనకన మిట్లలోని విద్యార్థులు ఆదివారం ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం లేక ఆకలితో విలవిలలాడి చివరకు తల్లిదండ్రులతో ఇంటికి వెళ్ళిపోయినా సంఘటనపై విచారణం జరపాలని కలెక్టర్ ఆదేశంచారు. విచారణ నివేదికలో సంబంధిత వసతి గృహ సంక్షేమాధికారి పర్యవేక్షణ లోపం వలన విద్యార్థులకు సకాలంలో భోజనం అందించకపోవటం వలన సంబంధిత వసతి గృహ సంక్షేమాధికారి, కామాటిని సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా లోని అందరు సహాయ సాంఘిక సంక్షేమాధికారులు, వసతి గృహ సంక్షేమాధికారులు, నాల్గవ తరగతి సిబ్బంది విధుల పట్ల బాధ్యతతో వ్యవహరించి, విద్యార్థుల సంక్షేమం, భోజన ఏర్పాట్లు, పరిశుభ్రత, రోజువారీ పర్యవేక్షణ విధులను సమయానికి, విధి ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించవలసినదిగా ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించిన సందర్భంలో సంబంధితులపై కఠిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ డైరెక్టర్ యన్.లక్ష్మానాయక్ ప్రకటనలో తెలిపారు.

# గ్రామ పంచాయతీ భవనానికి హాస్టల్ తరలింపు

కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అల్లినగరం గ్రామంలో గల బీసీ భాయిస్ హాస్టల్ను స్థానిక ఎంపీడీవో స్థానికొమ్ము సత్యం, తుఫాను ప్రత్యేక అధికారి ఆర్ఐఓ ఆంజనేయులు ఆధ్వర్యంలో ప్రత్యామ్నాయ ఏర్పట్లలో భాగంగా హాస్టల్ ను గ్రామపంచాయతీ భవనానికి తరలించినట్లు తెలియజేశారు. గత మాసంలో వచ్చిన మొంతా తుఫాన్ కు హాస్టల్ ను పరిశీలించిన అధికారులు పడబాటలో ఉన్న భవనం నుంచి హాస్టల్‌ను వెంటనే షిఫ్ట్ చేయాలని తెలియజేసినప్పటికీ, ఇంకా సరైన ఏర్పాట్లు చేసుకోకపోవడంతో మంగళవారం నాడు అల్లినగరం గ్రామాన్ని పరిశీలించిన అధికారులు విద్యార్థులకు ప్రమాదం జరగకుండా ఉండేలా వెంటనే గ్రామపంచాయతీ భవనానికి తరలించుకోవాలని తెలియజేసి ఏర్పాట్లు పరిశీలించడం జరిగింది. హాస్టల్ భవనం మొదటి నుండి అద్దె గదుల్లోనే ఉండేదని అది కూడా ప్రస్తుతం పూర్తి పడబాటు స్థితికి వచ్చినందున ప్రత్యామ్నాయ ఏర్పాట్లు భాగంగా అక్కడికి తరలించామని అయితే జిల్లా అధికారుల కు సమాచారం ఇచ్చి శాశ్వత పరిష్కారానికి కూడా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలియజే శారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో జెసిహెచ్ చెన్నారావు, స్థానిక సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.








## ఎయిడ్స్ దినోతవం సందర్భంగా ర్యాలీ

రేపల్లె, మేజర్‌న్యూస్: ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి పట్ల ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఎదుటి వ్యక్తికి దాని వల్ల సంభవించే నష్టాన్ని వివరించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డా. ఎం. బుజ్జిబాబు సూచించారు. మంగళవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీ ఏ.బి.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్, ఇండియన్ రెడ్ క్రాస్, ఎన్‌సిసి ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో కళాశాల నుండి తాలూకా కార్యాలయం వరకు అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు ప్రజల్లోకి వెళ్లి నినాదాలు చేస్తూ ఎయిడ్స్ నివా రణపై అవగాహన కల్పించారు. ర్యాలీ ప్రయాణిస్తున్నప్పుడు రేపల్లె పట్టణ ప్రజలు, ప్రయాణికులకు ఎయిడ్స్‌పై జాగృతి సందేశాలను చేరవేశారు. ఈ కార్యక్రమంలో ఏన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి డా. ఎం. దాసు, ఎన్‌సిసి అధికారి కె.బాలగురవయ్య, ఎన్‌సిసి కేడెట్లు, వాలంటీర్లు ర్యాలీలో పాల్గొన్నారు.



## జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం

బాపట్ల, మేజర్‌న్యూస్: ఇంగ్లీష్ విభాగానికి చెందిన సుధాకర్ మంగళవారం భోపాల్ గ్యాస్ ప్రమాదం ఎలా ఒక చిన్న నిర్లక్ష్యం వల్ల మహా విపత్తుగా మారిందో విద్యార్థులకు వివరించారు. ప్లాస్టిక్‌ను ఉపయోగించ కూడదని, సమాజంలో కాలుష్యాన్ని నియంత్రించడానికి ప్రతి పౌరుడిగా మనం చేయాల్సిన కర్తవ్యాలను విద్యార్థులకు అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. రామదేవి, IIC అధ్యక్షులు డా. నజీర్ షేక్, IIC ఉపాధ్యక్షులు శ్రీ లెనిన్ బాబు, IIC కోఆర్డినేటర్ శ్రీ మాధుకర్ కుమార్‌తో పాటు IIC సభ్యులు పాల్గొన్నారు. ఈ వేడుక కార్యక్రమ సమన్వయకర్తగా సి. వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

## హైడ్రోపోనిక్స్ సాంకేతిక సాగు నర్సరీ మేనేజ్మెంట్ పై శిక్షణ



బాపట్ల, మేజర్‌న్యూస్: నీటి కొరత, భూమి తగ్గుదల వంటి సమస్యల మధ్య రైతులు ఆధునిక సాగు విధానాలవైపు దృష్టి సారిస్తు న్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ ఇంజనీ రింగ్ కళాశాల, ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించబడిన శిక్షణా కార్యక్రమంలో రైతులకు, గృహిణులకు, నిరుద్యోగ యువతకి హైడ్రోపోనిక్స్ అనే మట్టిలేని సాగుపై అవగాహన, శిక్షణ కల్పించారు. ఈ శిక్షణలో హైడ్రోపోనిక్స్ యొక్క ప్రయోజనాలు, ఎక్సాటిక్ (విదేశీ) పంటల సాగు, వ్యవసాయ ఆధారిత స్వయం ఉపాధి అవకాశాలు, నర్సరీ మానేజ్మె ంట్ పై నిపుణులు వివరించారు. హైడ్రోపోనిక్స్ అంటే మట్టికి బదులుగా నీటిలో పోషకాలు కలిపి మొక్కలను పెంచే ఆధునిక సాగు పద్ధతి. దీని వాళ్ళ తక్కువ స్థలంలో ఎక్కువ దిగుబడి, 80% నీటి పొదుపు, కీటకాల ప్రభావం తక్కువ, మార్కెట్లో మంచి ధరలు. లెట్యూస్, బోక్ చోయ్, బేసిల్, రెడ్ బెల్ పెప్పర్ వంటి విదేశీ కూరగాయలు శుభ్రమైన పద్ధతిలో పండించవచ్చు. ఇవి హెూటల్స్, ఆర్గానిక్ మార్కెట్లలో అధిక డిమాండ్ కలిగి ఉంటాయి. రైతులు హైడ్రోపోనిక్స్ ద్వారా కేవలం పంటలే కాదు, హైడ్రోపోనిక్ కిట్లు తయారీ, శిక్షణ ఇవ్వడం, మార్కెట్ విక్రయం వంటి వ్యాపార అవకాశాల గూర్చి కూడా వివరించారు. కార్యకమంలో శ్రీనివాసుల రెడ్డి, రామిరెడ్డి , విష్ణు వర్ధన్ , అశోక్ కుమార్ , కారుణ్య గవినివారి పాలెం, నందిరాజు తోట బాపట్ల రైతులు, గృహిణులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు, తాము కూడా ఇలాంటి సాగు విధానాలను స్వీకరించాలని ఉద్దేశం వ్యక్తం చేశారు.



## జాబ్ కార్డ్ ఉన్న ప్రతి వ్యక్తికి పని

కర్లపాలెం, మేజర్‌న్యూస్: జాబ్ కార్డ్ ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధిహామీ పథకం కింద పనులు కల్పించపడతాయని ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామ సచివాలయం వద్ద 2026-27 సంవత్సరానికి పనుల గుర్తింపు-ప్రణాలిక ప్రక్రియ గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎంపిక చేసిన పనులను చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఆమోదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు, మాడా శ్రీనివాసరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఓ శ్యాం, కార్యదర్శి షాహిన్ సుల్తానా బేగం, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు మునిపల్లే చిన్న, గరిగంటి శ్రీనివాసరావు, ఫీల్డ్ అసిస్టెంట్ షాలిని తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ధాన్యాన్ని కొనుగోలు చేస్తా

రేపల్లె, మేజర్‌న్యూస్: తేమ శాతం 17 నుంచి 25 వరకు కూడా రైతు సేవ కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామని జాయింట్ కలెక్టర్ భావన తెలిపారు మంగళవారం బేతపూడి గ్రామంలో ని వరి కొనుగోలు కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతు సేవ కేంద్రం సంప్రదించి వారు ధాన్యమును అమ్ముకోవాలని తెలిపారు. అలాగే వర్షంలో తడవకుండా టార్పాలని పట్టాలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతి రైతు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం రైతు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తుందని తెలిపారు. జాయింట్ కలెక్టర్ వెంట ఆర్డీవో ఎన్ రామ లక్ష్మి, తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు, వ్యవసాయ అధికారి మహేష్ బాబు, గ్రామ వ్యవసాయ సహాయకుడు శివకృష్ణ ,వీఆర్వో వెంకటేశ్వర్లు అధికారులు రైతులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘం బిపిఎస్ 2025 స్కీంపై అవగాహన



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘ కౌన్సిల్ సమావేశ హాలు నందు మంగళవారం పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బందికి లైసెన్స్ టెక్నికల్ వర్కర్స్ లైసెన్స్ ఇంజనీర్లకు బిపిఎస్ 2025 స్కీం పై మున్సిపల్ కమిషనర్ జి రఘునందన్ రెడ్డి అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ గుంటూర్ పి మధు కుమార్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ బి పి ఎస్ పలానా ప్రయో జనాల గురించి సమావేశంలో వివరించడం జరిగింది భవన యజమానులకు బిపిఎస్ 2025 పై అవగాహన కలిగించాలని కోరా రు. GO Ms No 225 ప్రకారం 1985 జనవరి 1 నుండి 2025 మార్చి 31 మధ్య నిర్మించిన అనాధికారిక భవనాలు బిపిఎస్ పద్ధతిలో క్రమబద్ధీకరించు కోవచ్చని తెలిపారు. ప్రణాళిక సిబ్బంది క్షేత్ర స్థాయిలో పర్యటించి అనధికార నిర్మాణాలను గుర్తించి బిపిఎస్ 2025 ప్రకారం క్రమబద్ధరు చుకునేలా యజమానులకు తెలపా లని సూచిం చారు. నివాస వాణిజ్య సంస్థ గత పారిశ్రామిక భవనాలకు వేరువేరుగా రుసుము చెల్లించి తమ నిర్మాణాలను చట్టబద్ధం చేసుకోవాలని తెలి పారు. 1997 సంవత్సరానికి ముందు నిర్మిం చిన భవనాలకు పెనాల్టీలో 25% రాయితీ అదే విధంగా స్లమ్ ఏరియాలో ఉన్న ఇళ్లకు రుసు ములో 50% భారీ తగ్గింపు ప్రభుత్వం ఎవరు ఉన్నట్లు తెలిపారు. బావుడా ప్లానింగ్ అధికారి పి శోభన్ బాబు టౌన్ ప్లాని ంగ్ అసిస్టెంట్ గుంటూరు జే పూర్ణ చంద్ర రెడ్డి పట్టణ ప్రణాళిక అధికారి మల్లికార్జునరావు చీరాల అద్దంకి రేపల్లె పట్టణ ప్రణాళిక అధికారులు ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## పారిశుధ్య పనులను పరిశీలించిన కమిషనర్

బాపట్ల, మేజర్‌న్యూస్: పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డుల నందు తెల్లవారుజాము నుండే పారిశుద్ధ పనులను స్వయంగా మున్సిపల్ కమిషనర్ రఘునందన్ రెడ్డి పరిశీలించారు. పారిశుద్ధ్యం విషయంలో. రైల్వే స్టేషన్ వద్ద గల చంద్రకళా పార్కు చిన్నపిల్లల ఆట పరికరాలు పాడై ఉపయోగం లో లేకపోవడం చూసిన కమిషనర్ వెంటనే వాటిని మరమ్మత్తులు చేసి వినియోగంలోనికి తీసుకురావాలని డిఇ కి సూచించారు. 31 వ వార్డు పెయింటర్స్ కాలనీ మున్సిపల్ పార్కును ఆయన పరిశీలించారు సుందరీకరణ పనుల పురోగతిని డి ఈ ని అడిగి తెలుసుకున్నారు త్వరగా తిన పనులను పూర్తి చేయాలని తెలిపారు అనంతరం మూడో వార్డు రాజీవ్ గాంధీ కాలనీ నందు పనులను పరిశీలించారు. వారి వెంట అసిస్టెంట్ ఇంజనీర్ సిహెచ్ శ్రీనివాసరావు శానిటరీ ఇన్స్పెక్టర్ సయ్యద్ నజీర్ పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## కనిగిరి సిఐగా ఉప్పు శ్రీనివాసులు



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి సర్కిల్ ఇన్సెపెక్టర్‌గా ఉప్పు శ్రీనివాసులు సోమవారం రాత్రి బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న సీఐ షేక్ ఖాజావలి గుంటూరు జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో గుంటూరు జిల్లాలో పనిచేస్తున్న ఉప్పు శ్రీనివాసులు కనిగిరి సీఐగా నియమితులయ్యారు. సీఐగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.

# కాలుష్యాన్ని తగ్గించడం మనందరి బాధ్యత

కనిగిరి, మేజర్‌న్యూస్: జాతీయ కాలుష్య నివారణ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కనిగిరి పులి వెంకటరెడ్డి పార్కు నందు కాలుష్య నివారణ పర్యావరణ సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు .కార్యక్రమంలో కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ గాలి, నీరు,నేల ఇవి శుభ్రంగా ఉన్నప్పుడే జీవితం సురక్షితం ఉంటుందని తెలిపారు. భోపాల్ వాయు విషాదం నీడలో ఏర్పడ్డ ఈ దినోత్సవం ద్వారా ప్రజలు, విద్యార్థులు, పరిశ్రమలు కాలుష్యాన్ని తగ్గించే చర్యలపై చైతన్యం కలిగి ఉండాలని కోరారు. గాలి కాలుష్యాన్ని తగ్గించేందుకు వాహనాల నియంత్రిత వినియోగం, చెట్ల నాటటం, వ్యర్థాలను సక్రమంగా నిర్వహించడం, పరిశ్రమల నుంచి వెలువడే విష వాయువులను నియంత్రించడం వంటి చర్యలు అత్యవసరమని తెలియజేశారు. గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు మాట్లాడుతూ అందరికీ పరిశుభ్రమైన, మరింత స్థిరమైన భవిష్యత్తును నిర్మించడానికి బాధ్యతాయుతమైన వినియోగం, వ్యర్థాలను తగ్గించడం, ఇంధన పరిరక్షణ, పర్యావరణ అనుకూల అలవాట్ల అవసరమని అన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన

### మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు



పొదిలి, మేజర్‌న్యూస్:కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన చేస్తుందని గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఇన్చార్జ్ అన్నా వెంకటరాంబాబు అన్నారు. మంగళవారం మండలంలోని కంబాలపాడు గ్రామంలో వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ చేయడాన్ని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని కోరారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం వలన పేదవారికి చదువులు భారంగా మారుతాయన్నారు. కార్యక్రమంలో వైకాపా నగర పంచాయతీ అధ్యక్షులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కెవి రమణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వై వెంకటేశ్వర్లు,జి శ్రీనివాసులు,షేక్ నూర్జహాన్ బేగం, దోర్నాల వరలక్ష్మమ్మ,మాజీ ఎంపీపీ కోవెలకుంట్ల నరసింహారావు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ పులి గొర్ల శ్రీనివాస్ యాదవ్, వర్షం ఫిరోజ్, వైసిపి నాయకులు నాగిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పల్లపురెడ్డి నారాయణరెడ్డి (లారీ), బసిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, పల్లపురెడ్డి నారాయణరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ చేపట్టిన బంద్‌ను జయప్రదం చేయాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: ఈనెల 4వ తేదీన భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన బంద్‌ను జయప్రదం చేయాలని కనిగిరి డివిజన్ ప్రధాన కార్యదర్శి కె.పాండురంగారావు అన్నారు. మార్కాపురం మెడికల్ కాలేజ్‌తో పాటు మిగతా మెడికల్ కాలేజీలను ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగించాలని, జీవో నెంబర్ 77కు వ్యతిరేకంగా రాష్ట్ర కమిటీ బంద్‌కు పిలుపునిచ్చింది. ప్రకాశం జిల్లా కేటాయించిన యూనివర్సిటీకి వెంటనే నిర్మాణం చేపట్టాలని, కనిగిరి నియోజకవర్గంలోని ట్రిబుల్ ఐటీని కూడా వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్లో పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్ షిప్‌ను 3000 రూపాయలకు పెంచాలని, వార్డెన్, హాస్టల్ సిబ్బంది, ట్యూటర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, వసతి గృహాలకు సొంత భవనాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. .ప్రభుత్వ పాఠశాలల విలీనం ఆపాలని, కార్పొరేట్ విద్యా సంస్థలను నియంత్రించాలని కూడా ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈయన వెంట ఎస్ఎఫ్ఐ నాయకులు అశోక్, హనుమంతు, సురేష్, చంటి, సాయిలు వున్నారు. పై సమస్యల పరిష్కారం కోసం గురువారం చేపట్టిన బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కనిగిరిలోని నారాయణ కళాశాల మేనేజ్‌మెంట్ వినతిపత్రం అందజేశారు.

## టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటి స్వామి దాసుని కలసిన జగన్ పాల్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: కల్వరి ప్రసన్నత మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రెవరెండ్ డాక్టర్ జగన్ పాల్ నంద్యాల లో టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటి స్వామి దాసుని మర్యాద పూర్వక ముగా కలవడం జరిగింది. ఈ సందర్భముగా ఈటి స్వామి దాసు మాట్లాడుతూ క్రిస్మస్ శుభ సందర్భముగా త్వరలో పాస్టర్స్‌కి గౌరవేత నము అందుతుంది. అంతేగాక మినిస్ట్రీ బ్యాంక్ అకౌంట్ మార్పులు ఉంటే తెలియ చెయ్యాలని కోరారు. గిద్దలూరు నియోజకవర్గంలో ఉన్నటువంటి క్రైస్తవ సమస్యలను గురించి వివరించి, లిఖిత పూర్వకముగా అందించారు. ముఖ్యంగా సమాధుల తోట, కాంపౌండ్ వాల్, మ్యారేజ్ లైసెన్స్, చర్చిల మరమ్మత్తులు, సువార్త ప్రకటించుట కొరకు ఎటువంటి అభ్యంతరము లేకుండా ప్రభుత్వాన్ని కోరాలని విన్నవించుకున్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం క్రైస్తవుల సమస్యలలో ముందుండి పరిష్కరించి సహాయం చేయుటలో తోడ్పడుతుందని ఆయన తెలియజేశారు.

# గంజాయి మాఫియాకు వ్యతిరేకంగా పోరాడిన పెంచలయ్య

### హంతకులను కఠినంగా శిక్షించాలని ఐద్వా డిమాండ్




ఒంగోలు, మేజర్‌న్యూస్: గంజాయి మాఫియా హత్యాకాండకు బలైన ప్రజా నాట్యమండలి కళాకారుడు కె.పెంచలయ్యను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, ఒంగోలు నగర కార్యదర్శి జి.ఆదిలక్ష్మి డిమాండ్ చేశారు. పెంచలయ్య హత్యను ఖండిస్తూ మంగళవారం నగరంలోని చైతన్య కాలనీలో ఐద్వా ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గంజాయి, మత్తు మందుల వినియోగం విపరీతంగా పెరిగిందని అన్నారు. ఒకవైపు వీధివీధిన మద్యం షాపులు, బెల్ట్ షాపులు విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతున్నాయని, మరొకవైపు విద్యాసంస్థల్లోనూ, కొన్ని బాయ్స్ హాస్టల్ లోనూ గంజాయి, మత్తుమందుల వినియోగం, వ్యాపారం అడ్డం ఆపు లేకుండా సాగుతున్నదని అన్నారు. ఈ మత్తులో దిగిన వారు ఎటువంటి అకృత్యాలకైనా తెగబడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జి.రమేష్, ఐద్వా నాయకురాలు కె.రాజేశ్వరి, డి.తిరుపతమ్మ, కే.నాగమణి, పి.అనిత, సిఐటియు నాయకులు దారా వెంకటేశ్వర్లు, పెంచలయ్య కాలనీ వాసులు పాల్గొన్నారు.

## నా పొలానికి రక్షణ కల్పించండి



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని పాదర్తి రెవిన్యూ పరిధిలో మోటుమాల గ్రామపంచాయతీ పరిధిలోని బీరంగుంటలో జజ్జర సాంబయ్య గత 40 సంవత్సరాల నుండి సర్వేనెంబర్ 32 బై 2లో ఎకరం 39 సెంట్లు సాగు చేసుకుంటున్నారని అదే జీవనాధారంగా కుటుంబాన్ని పోషించుకుంటున్నట్లు ఆయన తెలియజేశారు. అనేక ప్రభుత్వాలు మారిన ఆ స్థలం జోలికి ఎవరు రాలేదన్నారు. గ్రామంలో 20 సెంట్లు ఖాళీ స్థలం భూమిలో టిడిపి పార్టీకి చెందినవారు ఇళ్ల నిర్మించుకోవడానికి పాగావేస్తున్న సందర్భంలో దానిని అడ్డుకున్నానని ఉద్దేశంతో కొంతమంది పడని వారు అసత్యాన్ని అధికారులకు విన్నవించగా అధికారులు సంబంధిత భూమిలోకి ఎవరు పోవద్దని సుమారు రెండు నెలల క్రితం బోర్డు ఏర్పాటు చేసి నట్లు సమాచారం. దానికి నేను హైకోర్టును సంప్రదించగా కోర్టు నేను సాగు చేసుకోవడానికి అనుకూలంగా తీర్పునిచ్చిందని తెలియజేశారు. నాకు గతంలో రెవెన్యూ అధికారులు పట్టా పాస్ పుస్తకం ఇచ్చారని తెలియజేశారు. 2008వ సంవత్సరంలో కొత్తపట్నం సిండికేట్ బ్యాంక్ రైతు నిమిత్తం 18 వేల రూపాయలు లోన్ కూడా మంజూరు చేయడం జరిగింది అన్నారు.కావాలని కొంతమంది టిడిపి నాయకులు నాపై వ్యక్తిగతంగా కక్షగట్టి ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని వాపోయారు. మంగళవారం ఉదయం రెవిన్యూ పంచాయతీ సిబ్బంది నా భూమిలో వేసిన వరి పంటను దున్నటానికి ట్రాక్టర్ను తీసుకొని వచ్చినట్లు తెలిసిందని ఆయన మీడియా ముందు వాపోయారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ప్రభుత్వం ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడడం సరైనది కాదని తెలిపారు. వరి పంటను వేయడానికి సుమారుగా 30 వేల రూపాయలు ఖర్చయిందని తెలిపారు. ప్రభుత్వం నాకు జీవనాధారంగా ఉన్న ఈ పంట పొలాన్ని నాకే దక్కే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.


## మోడల్ టెస్ట్ పేపర్లు ఆవిష్కరణ



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: పదవ తరగతి విద్యార్థుల కోసం యుటిఎఫ్ తయారు చేసిన మోడల్ టెస్ట్ పేపర్ల పుస్తకాలను మంగళవారం మండలంలోని సి.నాగులవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బి.డేవిడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డేవిడ్ మాట్లాడుతూ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తయారు చేసిన మోడల్ టెస్ట్ పేపర్లు పదవ తరగతి విద్యార్థులకు సులభతరంగా ఉండేలా పరీక్షల్లో ఉపయోగపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో ప్రముఖులు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మంగళవారం సిఎస్ పురంలోని ఆర్ఎంఎస్ కళ్యాణ మండపంలో జరిగిన మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన విఆర్‌ఏ షేక్ గౌస్ బాషా కుమారుడు షేక్ జమీల్ బాషా వివాహవేడుకల్లో కోవిలంపాడు పంచాయతీకి పలువురు ప్రముఖులు పాల్గొని పెండ్లి కుమారుడు జమీల్ బాషాను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడంశెట్టి రవికుమార్, సయ్యద్ దౌలత్ బాషా, షేక్ నాయబ్ రసూల్, పాపిజెన్ని రవణయ్య, టి.యల్.నారాయణ, సయ్యద్ జిలానీ, యం.కృష్ణ, కాశయ్య, నరసయ్య, పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.



## లేబర్ కోడ్లు ఉపసంహరించే వరకు ఉద్యమం చేపట్టాలి

### సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి.రమాదేవి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఉద్యోగ, కార్మిక, కర్షకుల శ్రమను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టేందుకు రూపొందించిన లేబర్ కోడ్లు ఉపసంహరించే వరకు ఉద్యమం చేపట్టాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి. రమాదేవి పిలుపునిచ్చారు. మంగళవారం నాడు సుందరయ్య భవన్ లో జరిగిన ఆపార్టీ జిల్లా కమిటీ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. దశాబ్దాల కాలం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు స్థానే మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లు అమలు పేరున 40 కోట్ల మంది కార్మికుల నుదుటిపై మరణ శాసనం లిఖించారని ధ్వజమెత్తారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నోటిఫై చేసిన నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల హక్కులను పూర్తిగా హరించేలా రూపొందించడంవల్ల కార్మికవర్గం కార్పొరేట్లకు బానిసలుగా మార్చే చర్యగా ధ్వజమెత్తారు. ట్రేడ్ యూనియన్లకు సమాచారం ఇవ్వకుండానే, సంప్రదింపులు జరపకుండానే కోడ్లను అమలు చేయడం కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని రమాదేవి మండి పడ్డారు. ఇదిలా ఉండగా గిగ్, కాంట్రాక్ట్ కార్మికులను గుర్తించినప్పటికీ వారికి లభించాల్సిన హక్కులు, సౌకర్యాలు ఏవన్నది చట్టంలో స్పష్టంగా చెప్పకపోవడం కార్మిక భవిష్యత్తును అనిశ్చితిలోకి నెట్టిందని రమాదేవి ఆరోపించారు. పూనాటి ఆంజనేయులు అధ్యక్షతన సమావేశం జరిగింది. జిల్లా కార్యదర్శి ఎస్ కె. మాబు, కార్యదర్శివర్గ సభ్యులు జీ.వి కొండారెడ్డి, ఎస్ డి.హనీఫ్, కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, ఎం.రమేష్, డి. సోమయ్య పాల్గొన్నారు.

## యువత సత్ప్రవర్తనతో మెలగాలి: డీఎస్పీ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు డీఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, పోలీస్ అధికారులు ఒంగోలు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉన్నా చెడు నడత (షీటర్స్) కలిగిన వ్యక్తులకు మంగళవారం సాయంత్రం డిఎస్పీ ఆఫీస్ వద్ద కౌన్సెలింగ్ నిర్వహించారు. డిఎస్పీ మాట్లాడుతూ చెడు నడత కలిగిన వ్యక్తులు(షీటర్స్) నేర ప్రవృత్తిని వీడనాడి సద్బుద్ధితో జీవించాలని, సత్ప్రవర్తనతో మెలగాలని, శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించే విధంగా వ్యవహారించవద్దని, గత జీవితాన్ని వదలి జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని, వివాదాలకు దూరంగా ఉండాలని, సమాజంలో గౌరవప్రదంగా జీవించాలని సూచించారు. వారిలో పరివర్తన కలిగేలా కౌన్సిలింగ్ నిర్వహించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన, చట్టాన్ని అతిక్రమించి దౌర్జన్యాలు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించి కౌన్సిలింగ్ నిర్వహించినారు. బైండ్ ఓవర్ నిబంధనలు ఉల్లంఘించి గొడవలు, అల్లర్లు, ఇతర నేరాల్లో పాల్గొంటే కనీసం లక్ష రూపాయల వరకు ఆస్తులు జప్తి చేయబడతాయని సూచించారు. డీఎస్పీ వెంట ఎస్సైలు సాంబశివయ్య, సుబ్రహ్మణ్యం, సిబ్బంది ఉన్నారు.